ఆంధ్రజ్యోతి
పల్నాడు
మంగళవారం 15 అక్టోబరు 2024



- వివాహాలపై మారుతున్న యువత ధోరణి
- భాగస్వామి ఎంపికలో తల్లిదండ్రులదే తుది నిర్ణయం
- ప్రస్తుతం జరుగుతున్న వివాహాల్లో 93 శాతం అలాంటివే

యూసీలు ఇస్తేనే.. నిధులు!

- స్కూల్ గ్రాంట్‌కు కేంద్రం మోకాలడ్డు
- యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని మెలిక
- వైసీపీ హయాంలో దారిమళ్లిన కేంద్రం నిధులు
- పాఠశాలలు ప్రారంభమై ఐదు నెలలైనా పైసా రాని వైనం



భారం.. భరించలేం!

- యాప్‌ల నిర్వహణతో అంగన్‌వాడీలు లబోదిబో
- నాలుగు యాప్‌లు సహా 15 రికార్డుల నిర్వహణ
- మావల్ల కాదంటూ ఆందోళన దిశగా అడుగులు

పల్లెల్లో ప్రగతి సందడి

- అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేల శంకుస్థాపనలు
- రూ.70.84 కోట్ల వ్యయంతో 620 పనులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఐదేళ్ల ప్రగతికి ఆమడదూరంలో పల్లెలున్నాయి. వైసీపీ పల్లె ప్రగతిని నిర్వీర్యం చేసింది. పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం తొలి అడుగు పడింది. పల్లె వారోత్సవాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా రూ.70.84కోట్ల వ్యయంతో 620 పనులకు శంకుస్థాపలకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో సోమవారం పల్లె వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. 20 వరకు జరగనున్న పల్లె పండుగకు గ్రామాల వారీగా చేపట్టే పనులకు ప్రణాళికను రూపొందించారు. ఆగస్టు 23న ఒకేరోజు పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి చేపట్టాల్సిన ప్రగతిపనులకు తీర్మానాలు చేశారు. ఈ పనులకు సంబంధించి తొలివిడతగా 620 పనులు చేపడుతున్నారు. ఉపాధిహామీ పథకం కింద నిధులు మంజూరయ్యాయి. సీసీ రోడ్లు, మురుగుకాల్వలు, గోకులాలు, వాననీటి సంరక్షణ తదితర పనులను చేపడుతున్నారు. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొని ప్రగతి పనులకు శంకుస్థాపనలు చేశారు.

చిలకలూరిపేట నియోజకవర్గంలో రూ.9కోట్ల వ్యయంతో 102 పనులకు శ్రీకారం చుడుతున్నారు. అయా పనులకు పల్లెపండుగ వారోత్సవాల్లో శంకుస్థాపనలు చేస్తున్నారు. మాచర్ల నియోజకవర్గంలో రూ.12కోట్లతో 130 పనులు, నరసరావుపేట నియోజకవర్గంలో రూ.7.85కోట్లతో 75 పనులు, పెదకూరపాడు నియోజకవర్గంలో రూ.11కోట్లతో 12 పనులు, సత్తెనపల్లి నియోజకవర్గంలో రూ.8.09కోట్లతో 83 పనులు, వినుకొండ నియోజకవర్గంలో రూ.12కోట్లతో 148 పనులు, గురజాల నియోజకవర్గంలో రూ.10కోట్ల వ్యయంతో 102 ప్రగతిపనులు చేపడుతున్నారు.

సత్తెనపల్లి నియోజకవర్గంలోని కట్టావారిపాలెంలో రూ.15లక్షలు వ్యయంతో నిర్మించే సీసీరోడ్డుకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శంకుస్థాపన చేశారు. భీమవరంలో రూ.8లక్షలు, కంటెపూడిలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్లుకు కన్నా శంకుస్థాపన చేశారు. నరసరావుపేట నియోజకవర్గంలోని రావిపాడు, లింగంగుంట్ల, అల్లూరివారిపాలెం, ఇక్కుర్రు గ్రామల్లో పల్లె వారోత్సవాల్లో పాల్గొని ప్రగతి పనులకు ఎమ్మెల్యే అరవిందబాబు శంకుస్థాపనలు చేశారు. మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి, మండాది గ్రామాల్లో సిమెంట్ రోడ్లకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి శంకుస్థాపనలు చేశారు. పెదకూరపాడులో రూ 50 లక్షల వ్యయంలో చేపట్టే సీసీ రోడ్లుకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలంలోని బోడిపాలెంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గోకులం షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండ లం తురకపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శంకుస్థాపనలు చేశారు.

రేపటి నుంచి నూతన మద్యం షాపులు

- లాటరీ విధానంలో వ్యాపారుల గుర్తింపు
- లాటరీ తీసిన కలెక్టర్ అరుణ్‌బాబు.. జేసీ సూరజ్
- షాపులు దక్కించుకున్న ఐదుగురు మహిళలు

నరసరావుపేట, చిలకలూరి పేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మద్యం షాపులకు వ్యాపారుల ఎంపిక ప్రక్రియ ముగిసింది. జిల్లాలో ప్రైవేట్ మద్యం షాపులు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్‌లో మద్యం షాపులకు వ్యాపారుల ఎంపికను లాటరీ విధానంలో ఎక్సైజ్ శాఖ సోమవారం నిర్వహించింది. కలెక్టర్ పీ అరుణ్‌బాబు మద్యం షాపులకు లాటరీ తీశారు. ఉదయం 8 గంటలకు లాటరీ ప్రక్రియను జేసీ సూరజ్ ప్రారంభించారు. ఎక్సైజ్ ఈఎస్ మణికంఠ నేతృత్వంలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ జరిగింది. ఐదుగురు మహిళలు మద్యం షాపులను దక్కించుకున్నారు. లాటరీలో మద్యం షాపులు దక్కించుకున్న వ్యాపారులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. అధిక సంఖ్యలో దరఖాస్తులు దాఖలు చేసినప్పటికీ షాపులు దక్కకపోవడంతో కొందరు వ్యాపారులు డీలా పడ్డారు.



మద్యం షాపుల కేటాయింపునకు లాటరీ తీస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేటకు చెందిన కొందరు వ్యాపారులు ఒక గ్రూప్‌గా ఏర్పడి జిల్లాలోని మద్యం షాపులకు దాదాపు 170 దరఖాస్తులు దాఖలు చేసినట్టు తెలిపారు. ఈ గ్రూప్‌కు సూమారు 10 షాపులు లాటరీలో దక్కినట్టు చెబుతున్నారు. ఈ గ్రూపుకు నరసరావుపేట పట్టణంలోనే 5 షాపులు, రూరల్ పరిధిలో రెండు షాపులు దక్కించుకున్నట్టు సమాచారం. వ్యాపారులు గ్రూపులుగా ఏర్పడి షాపులకు దరఖాస్తులు దాఖలు చేయడం గమనార్హం. మద్యం షాపుకు లాటరీలో వ్యాపారిని ఎంపిక చేశారు. అయితే విజేతతో పాటు మరో ఇద్దరిని కూడా ఎంపిక చేశారు. ఆర్ 1, ఆర్ 2 మరో ఇద్దరిని కూడా ఎంపిక చేశారు. విజేత నిర్దేశించిన సమయంలో లైసెన్స్ ఫీజు చెల్లించనట్లయితే తదుపరి వారికి షాపును కేటాయించేందుకు మరో ఇద్దరిని కూడా ఒక్కొక్క షాపుకు ఎంపిక చేశారు. జిల్లాలోని 129 షాపులకు వ్యాపారులను ఎంపిక చేశారు. వీరి నుంచి వెనువెంటనే లైసెన్స్ ఫీజు బ్యాంకు చలానా ద్వారా స్వీకరిస్తున్నారు. జిల్లాలో 55 లక్షల లైసెన్స్ ఫీజు కలిగిన షాపులు 30 ఉన్నాయి. వీటికి లైసెన్స్ ఫీజు తొలి విడతగా రూ 9.16 లక్షలు, 65 లక్షలు విలువైన షాపుకు 10.83 లక్షలు చెల్లిస్తున్నారు. ఫీజు చెల్లించినవారికి మంగళవారం తదుపరి ప్రక్రియను పూర్తి చేసి బుధవారం నుంచి షాపులు నిర్వహించుకునేందుకు అనుమతి ఇస్తున్నారు. మద్యం షాపుల కోసం మహిళల పేర్లపై కూడా దరఖాస్తులు దాఖలయ్యాయి. వీరిలో ఐదుగురు మహిళలు విజేత లుగా నిలిచారు. 129 షాపులకు 2,639 దరఖాసులు దాఖలయ్యాయి. వీరిలో 129 మంది విజేతలుగా నిలిచారు.

పెదకూరపాడు ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలో నిర్వహించిన విజయవాడకు చెందిన యంగ్రాతి శ్రీనివాసరావుకు ఐదు, ఆయన భార్య శివకుమారికి ఒకటి చొప్పన మొత్తం ఆరు మద్యం షాపులను దక్కించుకున్నారు. లాటరీ ప్రక్రియను పురష్కరించుకొని డీఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టౌన్ హాల్ వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రిస్క్ చేశాడు.. అదృష్టం వరించింది.. లాటరీలో 17కు 7 షాపులు తగిలాయి

రిస్క్ చేశాడు. డబ్బు వదిలాడు. అదృష్టమూ వరించింది. ఆ అదృష్టవంతుడే నాయుడు రమేష్. చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన రమేష్ ఇతర వ్యాపారాలతో పాటు మద్యం వ్యాపారం కూడా చేస్తుంటాడు. చిలకలూరిపేటలో బార్ కూడా ఉంది. చిలకలూరిపేట నియోజకవర్గంలో మొత్తం 17 మద్యం దుకాణాలకు అధికారులు దరఖాస్తులు స్వీకరించి లాటరీ తీయగా రమేష్ కు సంబంధించిన సిండికేట్ కు 7 దుకాణాలు తగీలాయి. వీరి సిండికేట్ తరఫున 17 దుకాణాలకు 65 దరఖాస్తులు దాఖలు చేశారు. ఇందుకోసం దుకాణానికి రెండు లక్షలు చూస్తున్నారు రూ. 1.3 కోట్ల రూపాయలు దరఖాస్తు రుసుముగా చెల్లించారు. అది వారు చేసిన రిస్క్. ఫలితంగా 7 దుకాణాలు లాటరీలో తగీలాయి. పట్టణంలో 3, చిలకలూరిపేట యడ్లపాడు, నాదెండ్ల మండలాలలో 4 దుకాణాలు వీరి సిండికేటుకు లభించాయి.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

పిడుగురాళ్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక అయ్యప్పనగర్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయ్యప్పనగర్ సమీపంలో ఆటో యుటర్న్ చేసుకుంటుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న కందుకూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టడంతో ఆటోడ్రైవర్ మలబంటి లక్ష్మయ్య (45) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనలో ఆటో పూర్తిగా ధ్వంసమైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మోహన్ తెలిపారు.

దైవ దర్శనానికి వెళ్తూ కానరాని లోకాలకు


తురకా అంకమ్మ (ఫైల్‌ఫొటో)

దాచేపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గత పది రోజులుగా దేవీశరన్నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు, కోలాటాలు, భక్తిగీతాలతో గడిపారు. ఈ పది రోజుల పాటు మాలధారణ దీక్ష ధరించి శనివారం రాత్రి బతుకమ్మను దాచేపల్లిలోని నాగులేరులో నిమజ్జనం చేసి మాలధారణ దీక్షతోనే విజయవాడ అమ్మవారిని దర్శించుకునేందుకు తన కొడుకుతో కలిసి బయలుదేరారు. మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌ప్లాజా వద్ద కారు ఫల్టీకొట్టి డివైడర్‌ను ఢీకొట్టింది. డ్రైవర్ నిద్రమత్తులో చేసిన ప్రమాదంలో మాలధారణ దీక్షలో ఉన్న తురకా అంకమ్మ (43) బలమైన గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమెతో పాటు కారులో ప్రయాణిస్తున్న ఆమె కొడుకు జగదీష్ కొద్దిపాటి గాయాలతో బయటపడ్డారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

అనధికార పురుగు మందులు సీజ్

సత్తెనపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వడ్డవల్లి ఆంజనేయ స్వామి గుడి ప్రాంతంలో ఒక గోడౌన్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.5,85,240 విలువైన పురుగు మందులను ఇన్‌చార్జ్ ఏడీఏ శ్రీధర్‌రెడ్డి, వీఆర్‌వో అనిల్ ఆధ్వర్యంలో సోమవారం సీజ్ చేశారు. అధికారులకు అందిన సమాచారం మేరకు గోడౌన్‌లో తనిఖీలు నిర్వహించారు. గోడౌన్ అద్దెకు ఇచ్చిన ఓనరు శివ శంకర ఫెర్టిలైజర్ షాపు నిర్వాహకులు అద్దెకు తీసుకున్నారని తెలియజేశారు. ఈ తనిఖీల్లో బీఏఎస్ఎఫ్ కంపెనీకి సంబంధించిన రూ.61,550 విలువైన పురుగు మందులు, బెస్ట్ అగ్రో లైఫ్ లిమిటెడ్ కంపెనీకి చెందిన రూ.1,10,300 విలువైన పురుగు మందులు, పీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీకి చెందిన రూ.4,13,440 విలువైన పురుగు మందులు, మొత్తం 5,85,240 విలువైన పురుగు మందులను సీజ్ చేసినట్టు శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

యూసీలు ఇస్తేనే.. నిధులు!

- స్కూల్ గ్రాంట్‌కు కేంద్రం మోకాలడ్డు
- యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని మెలిక
- వైసీపీ హయాంలో దారి మళ్లిన కేంద్రం నిధులు
- పాఠశాలలు ప్రారంభమై ఐదు నెలలైనా పైసా రాని వైనం


గుంటూరులోని మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్

గుంటూరు(విద్య), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యారంగంలో సంస్కరణల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలకు నేడు విద్యార్థులు, హెచ్ఎంలు మూల్యం చెల్లించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కేంద్రం విడుదల చేసిన స్కూల్ గ్రాంట్ నిధులు ఇష్టారాజ్యంగా పక్కదారి మళ్లించి పాఠశాలల నిర్వహణను గాలికి వదిలేసిన గత ప్రభుత్వ పాపాలు ఇప్పుడు శాపాలుగా మారుతున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా పాఠశాలల నిర్వహణకు పైసా నిధులు విడుదల కాలేదు. పాఠశాలల్లో రోజువారీ ఖర్చుల కోసం నిధులు లేకపోవడంతో ప్రధానోపాధ్యాయులు జీతాల్లోంచి వెచ్చించాల్సిన దుస్థితి నెలకొంది. ఇది ఎన్‌డీఏ ప్రభుత్వానికి సంకటంగా మారింది.

హెచ్ఎంల ఆందోళన

ఉమ్మడి జిల్లాలో 345పైగా ఉన్నత పాఠశాలలు, మరో 4,233 వరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో దాదాపు 5.50 లక్షల మందికిపైగా విద్యార్థులు 1 నుంచి 10వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో స్కూల్ గ్రాంట్స్ విడుదల చేస్తారు. కేంద్రం నుంచి ఏటా జూలై మొదటి వారంలోనే నిధులు వస్తాయి. వాటికి రాష్ట్ర ప్రభుత్వం కొంత మొత్తం (మ్యాచింగ్ గ్రాంట్) నిధులు జోడించి స్కూల్‌గ్రాంట్‌గా విడుదల చేస్తారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం వచ్చిన నిధులు వచ్చినట్లు దారి మళ్లించింది. ఈ నిధులు ఎలా వినియోగించారో చెప్పాలని ఇందుకు యూసీలు (యుటిలైజేషన్ సర్టిఫికెట్స్) సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయడంతో హెచ్ఎంలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిధులు విడుదల, వినియోగం ఇలా...

ప్రభుత్వం స్కూల్ గ్రాంట్ కింద విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధులు విడుద చేస్తారు. విద్యార్థుల సంఖ్య 1 నుంచి 20లోపు ఉంటే రూ. 10వేలు, 21 నుంచి 50లోపు రూ. 15వేలు, 50 నుంచి 100లోపు ఉంటే రూ. 20వేలు, 101 నుంచి 250లోపు ఉంటే రూ. 50వేలు, 251- నుంచి 1000లోపు ఉంటే రూ.75వేలు, 1000పైగా విద్యార్థులుంటే లక్ష గ్రాంట్స్ విడుదల చేస్తారు. ఈ నిధులతో పాఠశాలలో ఎలక్ట్రికల్ బిల్లు, చాక్‌పీసులు, స్టేషనరీ, మంచినీరు, కంప్యూటర్స్ నిర్వహణ, మోటార్ ఖర్చులు, మరుగుదొడ్ల నిర్వహణ, చిన్న చిన్న పంక్షన్ల కోసం వినియోగిస్తారు. అయితే నిధుల లేకపోవడంతో హెచ్ఎంలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ ఎవరు ఇస్తారు..

ప్రభుత్వం నుంచి విడుదల అయ్యే నిధులకు సంవత్సరం చివరలో ప్రతిశాఖ యూసీలు (యుటిలైజేషన్ సర్టిఫికెట్స్) ఇవ్వడం సర్వసాధారణం. అయితే గత ప్రభుత్వం కేంద్రం నుంచి తీసుకున్న నిధులు ఎలా ఖర్చు చేశారో జిల్లా స్థాయిలో అధికారులకు కూడా తెలియని దుస్థితి. ఇప్పుడు యూసీలు ఎక్కడ నుంచి తీసుకురావాలి, ఎవరు ఇస్తారు అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. గతంలో కేంద్రం మంజూరు చేసిన నిధులకు యూసీలు ఇవ్వని కారణంగానే ఇప్పటి వరకు స్కూల్ గ్రాంట్ మంజూరు కాలేదని హెచ్ఎంలు చెబుతున్నారు. ఈ సమస్యను అధిగమించి సత్వరం నిధులు ఇవ్వకుంటే పాఠశాల నిర్వహణ మరింత భారం అయ్యే పరిస్థితి నెలకొంది.

భారం.. భరించలేం!

- యాప్‌ల నిర్వహణతో అంగన్‌వాడీలు లబోదిబో
- నాలుగు యాప్‌లు సహా 15 రికార్డుల నిర్వహణ
- మావల్ల కాదంటూ ఆందోళన దిశగా అడుగులు

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ ఉద్యోగులకు పనిభారం పెరుగుతూనే ఉంది. చాలీచాలని వేతనాలతో ఉద్యోగాలు చేసే వారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారం వేస్తున్నాయి. రెండు ప్రభుత్వాల విధుల భారం మోయలేక మహిళా ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. తమపై భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. స్త్రీ, శిశు సంక్షేమంలో అంగన్‌వాడీలు పాత్ర అత్యంత కీలకం. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 3 లక్షల మంది గర్భిణులు, బాలింతలు, లక్షన్నర మంది చిన్నారులకు పోషణ అందించడంతోపాటు, వారి సంక్షేమం విషయంలో అంగన్‌వాడీ ఉద్యోగులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. మూడు జిల్లాల్లో 5 వేల అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అయితే అంగన్‌వాడీల్లో స్త్రీ, శిశు సంక్షేమానికి సంబంధించిన విధులు ప్రభుత్వ విధానాల కారణంగా దెబ్బతింటున్నాయి. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు బలవర్ధక ఆహారాన్ని అందించడంతోపాటు, చిన్నారులకు ప్రీ స్కూలు విద్యను కూడా వీరు అందించాల్సి ఉంటుంది.

విధిగా ఆన్‌లైన్..

అంగన్‌వాడీ కార్యకర్తలు విధిగా నాలుగు ఆన్‌లైన్ యాప్‌లను నిర్వహించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన పోషణ ట్రాకర్లో ప్రతి రోజూ చిన్నారులు, గర్భిణులు, బాలింతల పోషణ వివరాలు నమోదు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన బాల సంజీవని యాప్‌లో రాష్ట్ర ప్రభుత్వం అందించే పోషణ వివరాలు నమోదు చేయాలి. వీటితోపాటు రెండు యాప్‌లలో ప్రతి రోజూ టాయిలెట్ ఫొటో తీసి అప్లోడ్ చేయాలి. ప్రీస్కూలు నిర్వహించి ఆ ఫొటోలు అప్లోడ్ చేయాలి. వీటితోపాటు నెలకు రెండుసార్లు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు నమోదు చేయాలి. నెలకు ఒకసారి మిల్క్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలి.

రికార్డుల మోత

ఒక్కో అంగన్‌వాడీ ఉద్యోగి 15 రికార్డులు నమోదు చేయాలి. ఫుడ్ కంజంప్షన్ రికార్డు(ఎఫ్‌సీఆర్), పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ఇచ్చే అనుబంధ పోషణ రికార్డు (ఎస్ఎన్‌పీ), ప్రీస్కూల్ అటెండెన్స్ రికార్డు, గర్భిణులు, బాలింతల రికార్డులు ప్రతి రోజూ నమోదు చేయాలి. వీటితోపాటు టీకా రికార్డు, విటమిన్ ఏ రికార్డు, రిఫరల్ సర్వీసెస్, గృహ సందర్శనలు రికార్డు చేయాలి. మంత్లీ ప్రాజెక్టు రిపోర్టు(ఎంపీఆర్), అంగన్‌వాడీ పరిధిలోని హౌస్‌హోల్డ్ సర్వే, గ్రోత్ రికార్డు, గ్రోత్ చార్టు నిర్వహణతోపాటు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సంబంధించిన రెండు టేక్ హోమ్ రేషన్(టీహెచ్ఆర్)ల సంతకాల రిజిస్టర్, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ సహా 15 రికార్డులను మోయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ ఉద్యోగులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. వాతావరణ శాఖ అధికారులు అందించిన వివరాల మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. పొంగే వాగులు, కాల్వలు, రోడ్లులు, కల్వర్టులు, మ్యాన్‌హోల్స్‌కు ప్రజలు దూరంగా ఉండాలని చెప్పారు. భారీ వర్షాల సమయంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని, ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులైన ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.

గ్రామ పంచాయతీలకు మహర్దశ


డాక్టర్ జాస్తి వీరాంజనేయులు

గుంటూరు సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ని గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థలకు మహర్దశ పట్టిందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు. సోమవారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం 2024 -25 తొలి విడత కేంద్ర నిధులు రూ.988 కోట్లు విడుదలయ్యాయని, అవి త్వరలో రాష్ట్రంలో ని గ్రామ పంచాయతీలు, జిల్లా పరిషత్‌ల ఖాతాలలో జమ అవుతాయని తెలిపారు. అక్టోబరు 14 నుంచి 21 వరకు ప్రభుత్వం పల్లె పండగ పేరుతో వారం రోజుల పాటు కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు. ఆగస్టు నెలలో రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీలలో గ్రామ సభలు పెట్టి గ్రామాభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన పనులపై తీర్మానాలు చేశారని, ఆ పనులు ఇప్పుడు చేపడతారని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన కునారిల్లిన గ్రామ పంచాయతీలు ఇప్పుడు నూతన శోభను సంతరించుకుంటాయని అన్నారు.

అండర్-25 క్రికెట్ జట్టులో రాహుల్‌కు స్థానం


పవన్ సాయి రాహుల్

మంగళగిరి సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఏసీఏ అండర్-25 పురుషుల జట్టులో పాతమంగళగిరి జీఆర్ స్కూల్ ప్రాంతానికి చెందిన కడియం పవన్ సాయి రాహుల్ ఎంపికయ్యాడు. ఏసీఏ కార్యదర్శి సానా సతీష్‌బాబు సోమవారం ఎంపికైన జట్టు వివరాలను ప్రకటించారు. బెంగళూరు వేదికగా ఈ నెల 17వ తేదీ నుంచి పి.రామచంద్రరావు ట్రోఫీ అండర్-25 మల్టీడే మ్యాచ్‌లు ఆరంభం కానున్నాయి. మంగళగిరి నుంచి ఏసీఏ జట్టుకు ఎంపికైన తొలి క్రికెటర్ రాహుల్ కావడం విశేషం. అండర్-25 జట్టుకు ఎంపికైన రాహుల్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు.

అరుణాచలంకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17న పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో గిరి ప్రదక్షణకు భక్తుల కోసం ఆర్టీసీ స్పెషల్ హైటెక్ 2+2 పుష్ బ్యాక్ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ షేక్ అబ్దుల్ సలాం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ బస్టాండ్ నుంచి 15న రాత్రి 9.45 గంటలకు బయల్దేరి 16వ తేదీన శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్‌టెంపుల్ దర్శించుకొని అదే రోజు రాత్రి అక్కడే బస చేసి 17న పౌర్ణమి రోజున అరుణాచలంకు చేరుకుంటుందన్నారు. అదే రోజు సాయంత్రం బయల్దేరి 18వ తేదీన ఉదయం 6.30 గంటలకు గుంటూరు బస్టాండ్‌కు చేరుకుంటుందన్నారు. 96164 సర్వీసుకు ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఒక్కోచార్జి రూ.2420 మాత్రమేనని పేర్కొన్నారు. అదనపు సమాచారం కోసం 7382825420 సంప్రదించాలని కోరారు.

గుంటూరు-1 డిపో నుంచి ఒక సర్వీసు..

ఎన్టీఆర్ బస్టాండ్ నుంచి 15న రాత్రి 9.45 గంటలకు బయల్దేరి 16వ తేదీన శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్‌టెంపుల్ దర్శించుకొని అదే రోజు రాత్రి అక్కడే బస చేసి 17న పౌర్ణమి రోజున అరుణాచలంకు చేరుకుంటుందన్నారు. అదే రోజు సాయంత్రం బయల్దేరి 18వ తేదీన ఉదయం 6.30 గంటలకు గుంటూరు బస్టాండ్‌కు చేరుకుంటుందన్నారు. 96779 సర్వీసుకు ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఐసీఐసీఐ బ్యాంకులో సీఐడీ తనిఖీలు

నరసరావుపేట లీగల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట బ్యాంక్ వీధిలో ఉన్న ఐసీఐసీఐ బ్యాంకులో సోమవారం గుంటూరు జిల్లా సీఐడీ అదనపు ఎస్పీ సీహెచ్ ఆదినారాయణ ఆధ్వర్యంలో సీఐడీ బృందం తనిఖీలు నిర్వహించింది. బాధితుల వద్ద నుంచి వాంగ్మూలాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేటలో ప్రస్తుతానికి ఏడుగురు బాధితులు ఉన్నట్లు తేలిందన్నారు. వీరి సంఖ్య ఇంకా పెరగవచ్చు అన్నారు. ఇప్పటి వరకు నరసరావుపేట, చిలకలూరిపేట, విజయవాడలో మొత్తం 72 మంది బ్యాంకు బాధితులు ఉన్నారని ఆయన చెప్పారు. నరసరావుపేటలో 7, చిలకలూరిపేటలో 60, విజయవాడలో 5 మంది బాధితులు ఉన్నారని చెప్పారు. బాధితులకు మొత్తం రూ. 28 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు గమనించామన్నారు. నరసరావుపేటలో ఐదుగురు బాధితుల వాంగ్మూలాలను నమోదు చేసినట్లు చెప్పారు. బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే గుంటూరు జిల్లా సీఐడీ కార్యాలయంలో సంప్రదించి వివరాలు తెలియజేయవచ్చునారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో సోమవారం 42.16 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 31,040 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. ప్రాజెక్టు వద్ద 36,868 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది. దీనిలో పవర్ జనరేషన్ ద్వారా 16వేల క్యూసెక్కుల నీరు కృష్ణా నదికి వస్తున్నాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	130, 139,150
చికెన్ విత్ స్కిన్	248.00
చికెన్ స్కిన్ లెస్	258.00

విజిలెన్స్‌లో బదిలీల కుదుపు

- ఒకే రోజు ఐదుగురు అధికారులను మార్చిన డీజీపీ

గుంటూరు సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రాంతీయ కార్యాలయంలో భారీ ఎత్తున బదిలీలు జరిగాయి. సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం కలిగింది. ఒకే రోజు ఐదుగురు కీలక అధికారులను మాతృశాఖకు పంపిస్తూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేయడం కలకలం రేపింది. సోమవారం సాయంత్రం వెలువడిన ఉత్తర్వులు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. డీఈఈ కె. విజయ వీరకుమార్, సీఐ శీలం శ్రీనివాస రెడ్డి, వ్యవసాయాధికారి ఖడ్గం రమణకుమార్, ఎస్ఐ రామచంద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ కె.మల్లికార్జున రెడ్డిని విజిలెన్స్ నుంచి బదిలీ చేశారు. వెంటనే మాతృ శాఖకు వెళ్లి పోవాలని ఆదేశాలు జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు ప్రస్తుతం చాలా కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక్కడి ప్రాంతీయ కార్యాలయం పరిధిలో పలు కీలకమైన కేసులను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ జరుపుతుంది. అధికారుల బదిలీ వ్యవహారం ముందే ఊహించినదే అయినప్పటికీ అతి తక్కువ సమయంలోనే అందరూ వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది.

అందరూ కొత్త వారే..

ప్రభుత్వం మారిన తర్వాత విజిలెన్స్ ఎస్పీ కె.ఈశ్వరరావు ఊహించని రీతిలో బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సూర్య శ్రావణ్ కుమార్‌ను ఎస్పీగా నియమించారు. ఆ తర్వాత సీఐ శ్రీహరిని నెల్లూరుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సీఐ కొమ్మలపాటి చంద్రశేఖర్‌ను నియమించారు. తాజాగా బదిలీ అయిన ఎస్ శ్రీనివాసరెడ్డి స్థానంలో పి.శివాజీని నియమించారు. అగ్రికల్చర్ ఆఫీసర్‌ని కూడా రేపో మాపో నియమిస్తారని తెలిసింది. ఏవో పోస్టు కోసం కొందరు కీలక ఎమ్మెల్యేలు సిఫార్సు చేసినట్లు తెలిసింది. విజిలెన్స్ కార్యాలయంలో ఇప్పటికే చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిల్లోకి వచ్చేందుకు చాలా మంది తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అత్యంత కీలకమైన డీఈఈ పోస్టులో ఒక అధికారిని నియమించేందుకు సీనియర్ ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది.

గ్రేడ్-5 కార్యదర్శుల జీతాల సమస్యకు పరిష్కారం

- ఆంధ్రజ్యోతి కథనంతో అధికారుల్లో స్పందన
- కేడర్ స్ట్రెంత్ సమస్యతో ఉద్యోగులకు కష్టాలు
- ఐదారు నెలలుగా జీతాలు రాక అగచాట్లు

గుంటూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఐదారు నెలలుగా జీతాలు రాక అగచాట్లు పడుతున్న గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శుల గోడు ఎట్టకేలకు ప్రభుత్వానికి వినిపించింది. ఐదారు నెలలుగా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నా అధికారుల దృష్టికి చేరకపోవడంతో వారు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12వ తేదీన ఆంధ్రజ్యోతిలో 'జీతాల పంచాయతీ' పేరుతో కథనం వెలువడింది. దీంతో సమస్య ప్రభుత్వ పెద్దల దృష్టికి వెళ్లింది. జిల్లా పంచాయతీ అధికారులు, సీఈవోల నిర్వాకంతోనే గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులకు ఐదారు నెలలుగా జీతాలు అందడం లేదని పంచాయతీరాజ్ కమిషనరేట్ గుర్తించింది. తక్షణమే చర్యలకు ఉపక్రమించింది.

సమస్య పరిష్కారానికి చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అమలులోకి తెచ్చిన 'ఒక పంచాయతీ-ఒక కార్యదర్శి' విధానం కారణంగా గ్రేడ్- 5 పంచాయతీ కార్యదర్శులకు కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎంపీడీవో లాగిన్లోని క్యాడర్ స్ట్రెన్త్ సమస్య కారణంగా ఐదారు నెలలుగా ఉద్యోగులకు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. క్యాడర్ స్ట్రెన్త్‌ను తప్పుగా నమోదు చేసిన ఎంపీడీవోలు, సరిచేయాల్సిన జిల్లా పంచాయతీ అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో ఉద్యోగుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. క్షేత్రస్థాయిలోని ఈ సమస్య ఎంపీడీవోలు, డీపీవోలు అడ్డుపడడంతో ప్రభుత్వం దృష్టికి వెళ్లలేదు. 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనం ప్రభుత్వ పెద్దల దృష్టిలో పడడంతో పంచాయతీరాజ్ కమిషనరేట్ ఈ అంశంపై ఆరా తీసింది. ఉద్యోగుల క్యాడర్ స్ట్రెన్త్ వివరాలతో రాష్ట్ర ఖజానా కార్యాలయంలో అప్‌డేట్ చేయించాలని డీపీవోలు, సీఈవోలకు పంచాయతీరాజ్ కమిషనర్ ఆదివారం షెడ్యూల్ విడుదల చేశారు. పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

నామినేటెడ్ పదవిని విశ్వబ్రాహ్మణులకు కేటాయించేలా చట్టం చేయాలి


మాట్లాడుతున్న పావులూరి హనుమంతురావు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రతి హిందూ దేవాలయాల్లో ఒక నామినేటెడ్ పదవిని విశ్వబ్రాహ్మణులకు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం అరండల్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం జరగనున్న రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రంలో ప్రతి దేవాలయంలో బ్రాహ్మణులకు రెండు నామినేటెడ్ పోస్టులు కేటాయించేలా చట్టం చేయాలని మంత్రి వర్గం తీర్మానం చేస్తున్న నేపథ్యంలో విశ్వబ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యం కల్పించాలని కోరారు. దేవాలయ నిర్మాణ కర్త స్థాపతి, దేవాలయ నిర్మాణంలో భాగస్వాములైన విశ్వబ్రాహ్మణులను విస్మరించడం తగదని అన్నారు. విశ్వబ్రాహ్మణులను విస్మరించిన కారణంగా జగన్ ప్రభుత్వం ఓడిందని అన్నారు. నూతన కూటమి ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘ సభ్యులు అంగలకుదురు సుశీల, కొలగాని నంద వీర ప్రసాదు, కిరణ్, బ్రహ్మముడి కోటేశ్వరరావు, అత్తలూరు వీర బ్రహ్మాచార్యులు, కదిరి ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం బ్యారేజి దిగువకు 32,625 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువున ఉన్న పులిచింతల ప్రాజెక్టు ప్రధాన వాగుల నుంచి 38,031 క్యూసెక్కుల వరద నీరు సోమవారం ప్రకాశం బ్యారేజి వద్దకు చేరుతున్నట్టు నీటిపారుదల శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా 45 గేట్లను 1 అడుగు మేర ఎత్తి దిగువకు 32,625 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ డెల్టా కాలువలకు 5,406 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్టు జేఈ తెలిపారు.

21,793 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 24,413 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 21,793 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 20,808 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	8500	16000	334	8500	15200
నెంబరు. 5	10000	15500	నెంబరు. 5	12000	16500
273	--	--	273	12000	12500
341	9000	14500	341	9500	13500
4884	12500	15000	4884	10000	14000
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	9000	18600	తేజ	11000	18600
బ్యాడిగి	9000	15500	బ్యాడిగి	10000	14200
దేవనూరు డీలక్స్	9500	16000	దేవనూరు డీలక్స్	10500	15500
తెల్లకాయలు	5000	11500	తెల్లకాయలు	5000	11000

ప్రతి హామీని నెరవేర్చుతాం : ఎమ్మెల్యే జూలకంటి

- మండాదిలో అభివృద్ధి పనులకు భూమిపూజ


భూమిపూజలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

వెల్దుర్తి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం వెల్దుర్తి, మండాది గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం ఎజెండాతో సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు పులుసు శివారెడ్డి, మాజీ అధ్యక్షుడు గుజ్జుల పాపిరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రంనాయక్, ఎంపీడీవో ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరెడ్డి, అంకిరెడ్డిపాల్గొన్నారు.


వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

ఆశ్రమంలో కన్నా, ఆలపాటి పూజలు

సత్తెనపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సనారి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో సోమవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాదు ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమ నిర్వాహకులు స్వామి వారి శేష వస్త్ర, పూల మాలలతో వారికి ఆశీర్వచనాలు అందించారు.

నేడు యరపతినేని రాక

దాచేపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం దాచేపల్లి మండలంలోని కేశానుపల్లి, తక్కెళ్లపాడు గ్రామాలలో పర్యటించనున్నారు. కేశానుపల్లిలో 45 లక్షలు, తక్కెళ్లపాడులో 15 లక్షల రూపాయలతో సిసి రోడ్లనిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నారు. మినీ గోకులం కేంద్రాలను కేశానుపల్లి, తక్కెళ్లపాడులోని నాలుగు ప్రాంతాలలో ప్రారంభించనున్నారు.

నేడు ఎమ్మెల్యే కన్నా పర్యటన

రాజుపాలెం, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): రాజుపాలెం మండలంలో మంగళవారం నిర్వహించనున్న పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిధిగా హాజరుకానున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని రెడ్డిగూడెం, ఆకులగణపవరం, బలిజేపల్లి, ఇనిమెట్ల గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

నకరికల్లు డిప్యూటీ తహసీల్దారుగా శ్రీనివాసరావు

నకరికల్లు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నకరికల్లు మండల డిప్యూటీ తహసీల్దారుగా కే శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన క్రోసూరు నుంచి నకరికల్లుకు వచ్చారు.

మండల సర్వేయర్‌గా వెంకటేశ్వర్లు

నకరికల్లు మండల సర్వేయర్‌గా గుర్రపుసాని వెంకటే శ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన నెల్లూరు జిల్లా వరికుంటపాడు నుంచి నకరికల్లుకు బదిలీపై వచ్చారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

బెల్లంకొండ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) మండలంలోని వెంకటాయపాలెం గ్రామానికి చెందిన ఎస్టీ కాలనీ అంగన్ వాడీ సెంటర్‌ను సోమవారం అంగన్‌వాడీ సూపర్ వైజర్ వనిజ తనిఖీ చేశారు. పసిపిల్లలకు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం సరఫరాల్లో టీచర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులు రావటంతో తనిఖీ చేపట్టినట్టు ఆమె తెలిపారు. రికార్డులను పరిశీలించి సక్రమంగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌష్టికాహార పంపిణీలో అవకతవలు జరిగితే సహించేది లేదని నిర్వాహకులను హెచ్చరించారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

గురజాలటౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చర్లగుడిపాడులో టీడీపీ నేత వేముల విశ్వేశ్వరరావు (పెదకాపు) ఆధ్వర్యాన శ్రీహరిహర సుతుడు అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. వేద మంత్రోచ్చరణ మధ్య వైభవంగా భూమిపూజ జరిపారు. ముఖ్య అతిధిగా రైల్వే ఆఫీసర్ బండ్ల లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మినీ గోకులం నిర్మాణానికి భూమిపూజ

బెల్లంకొండ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : బెల్లంకొండ మండలంలోని వన్నాయపాలెం, చంద్రాజు పాలెం గ్రామాల్లో మినీగోకులం నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్‌షరీఫ్ మాట్లాడుతూ పంచాయతీలకు పూర్వ వైభవం తెచ్చేలా కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఓర్చు ఆనంద్, రాంబాబు, లక్ష్మయ్య, ఉపాధి హామీ పథకం ఏపీవో, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

శుద్ధజలం భద్రమేనా ?

- పట్టణంలో పుట్టగొడుగుల్లా వాటర్‌ప్లాంట్లు
- నిబంధనల అమలు నామమాత్రమే
- ప్రమాదంలో ప్రజారోగ్యం
- పట్టించుకోని అధికార యంత్రాంగం





మాచర్లటౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలో రోజు రోజుకు వాటర్‌ప్లాంట్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దాదాపుగా వార్డుకొకటి చొప్పున వెలిశాయి. వీటి నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేకపోయినా పలువురు యథేచ్ఛగా వ్యాపారం నిర్వహిస్తున్నారు. వీరిని ప్రశ్నించే వారు కరువవడంతో ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఆటోలలో క్యాన్లను నీటిత నింపుకొని వీధివీధి తిరుగుతూ విక్రయిస్తున్నారు.

నిబంధనలకు తిలోదకాలు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం మినరల్ వాటర్ కేంద్రంలో నీటి నాణ్యత ప్రమాణాలను పరీక్షించే లాబోరేటరీ ఉండాలి. దీనికితోడు అనుభవజ్ఞుడైన టెక్నీషియన్ పర్యవేక్షణ తప్పనిసరి. వినియోగదారునికి వాటర్ క్యానును విక్రయించేముందు క్యానుపై బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్ సర్టిఫికెట్) లేబులు తప్పనిసరిగా ఉండాలి. వాటిపై వాటరు తయారయిన కేంద్రం పేరు, వాటరులో కలిపిన కెమికల్స్ వివరాలు పొందుపరచాలి. అయితే వీటిపై నిర్వాహకులు దృష్టిపెట్టింది లేదు.

నెలకు రూ. 600 పైమాటే..

పట్టణంలో సుమారు 30కు పైగా వాటర్‌ప్లాంట్లు ఉన్నాయి. వీటిలో అనుమతులున్నవి అరకొర మాత్రమే. వీటి నిర్వాహకులు వినియోగదారుని నుంచి 20 లీటర్ల క్యానుకు రూ. 20 వరకు వసూలు చేస్తున్నారు. ప్లాంటుకు వెళ్లి క్యాను తెచ్చుకుంటే రూ.15 కాగా, నిర్వాహకుడు తమ వాహనంలో ఇంటికి క్యాను తీసుకొస్తే రూ. 20 ముట్టజెప్పాలి. ఈ విధంగా కొనుగోలుదారుడు క్యాను నీటికి నెలకు రూ. 600 వరకు ఖర్చు చేయాల్సి ఉంది. పురపాలక సంఘ అధికారులు సైతం నీటి సరఫరాలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుండడం వాటర్‌ప్లాంట్ల నిర్వాహకులకు అనుకూలంగా మారింది. పట్టణంలోని వ్యాపార దుకాణాలు, బడ్డీ బంకులకు నీటిని సరఫరా చేసేందుకు అనుమతులు లేకపోయినా వాటరు ప్లాంట్ల యజమానులు లెక్కచేయడం లేదు. ఒక్కో దుకాణానికి కనీసంగా రోజుకు ఆరు నుంచి ఏడు క్యాన్ల నీటిని సరఫరా చేస్తున్నారు. క్యానుపై ఎటువంటి ప్రభుత్వ లేబులు లేకుండా, అపరిశుభ్రమైన క్యాన్లతోనే ఆటోల్లో వచ్చి నీళ్లు పోసి వెళ్తుంటారు. ఈ నీటినితాగిన ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. వినియోగదారులు ఎక్కువ వడం, ప్రభుత్వ అనుమతులున్న ప్లాంట్లు కరువవ డంతో గత్యంతరం లేక ప్రజలు అపరిశుభ్రమైన నీటిని తాగుతున్నారు. పట్టణంలోని వాటర్‌ప్లాంట్‌లలో తనిఖీలు చేపట్టి, అనధికార ప్లాంట్‌లను మూసివేయించాలని, శుద్ధజలం సరఫరాలో ప్లాంట్‌ల నిర్వాహకులు అన్నిరకాల నాణ్యతా ప్రమాణాలు పాటించేలా సంబంధిత శాఖల అధకారులు పర్యవేక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.




తురకపాలెంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు
- తురకపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మాచవరం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేదిలేదని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వైసీపీ నేతలను హెచ్చరించారు. సోమవారం మండలంలోని తురకపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధి హామీ నిధులతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం తురకపాలెంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో అరాచకాలు, దాడులుతప్పా అభివృద్ధి ఎక్కడా లేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాలుగు నెలల్లోనే వైసీపీ నేతలు అసహనంతో లేని పోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. గురజాల నియోజకవర్గంలో అన్ని మేజరు కాలువల్లో ఆయా గ్రామాల రైతులు కమిటీలుగా ఏర్పడి పూడిక తీత పనులు ప్రారంభించారని, ఇంతకంటే అభివృద్ధికి నిదర్శనం ఏం కావాలని వైసీపీ నేతలను ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు సాధించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. వచ్చే వేసవి నాటికి గ్రామీణ ప్రాంతాల్లో లింకు రోడ్ల నిర్మాణాలు కూడా చేపడతామని యరపతినేని తెలిపారు. తురకపాలెంలో ఇటీవల మృతిచెందిన షేక్ మాబూ కుటుంబానికి రూ. 25 వేలు ఆర్థికసాయం చేస్తానని యరపతినేని ప్రకటించారు. సమావేశంలో మండల టీడీపీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, కొత్త పాలెం ఇన్‌చార్జి సర్పంచ్ యామని రామారావు, జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, గుదె రామారావు, మాబూవలి, హసాన్ వలి, ఎంపీటీసీ చిన సైదా, షేక్ అల్లాఉద్దీన్, నేతలు మల్లయ్య, వెంకటరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.


వేద జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, వేదికపై ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

ఆలపాటి గెలుపునకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ
- ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై అవగాహన
- హాజరైన మాజీ మంత్రి ఆలపాటి

సత్తెనపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు కావాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గుంటూరు, కృష్ణా జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాదు విజయాన్ని కాంక్షిస్తూ సత్తెనపల్లి పట్టణంలోని ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపైటీడీపీ నేత పూజల వెంకట కోటయ్య అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన వారంతా ఓటర్లుగా నమోదు కావాలన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాదును గెలిపించాల న్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాదు మాట్లాడుతూ కన్నా లక్ష్మీనారాయణ నాయకత్వంలో నియోజక వర్గంలో అర్హులైనవారంతా నవంబరు 6వ తేదీ లోపు ఓటర్లుగా నమోదు కావాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను గెలిపించా లని కోరారు. భవిష్యత్‌లో ఏ ఎన్నిక జరిగినా వైసీపీకి డిపాజిటు దక్కకూడదన్నారు. రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు ఎమ్మెల్యే కన్నాను, ఆలపాటి రాజేంద్ర ప్రసాదును పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ ఎలినేడి రామస్వామి, నాయకులు ఆతుకూరి నాగేశ్వర రావు, ఎంపీ చలపతిరావు, వేములకొండ శ్రీనివాస్, అనుమోలు జయరామ్, ఆళ్ల సాంబయ్య, చింతాళ్ళ రమేష్, మట్టా సుబ్రహ్మణ్యం, అన్నం కృష్ణ ప్రసాదు, భీమినేని వందనాదేవి, మక్కపాటి రామ చంద్రర రావు, దరువూరి నాగేశ్వరరావు, కట్టా శంకర రావు కూటమి నేతలు, పట్టణంలోని పలు ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

కాకతీయ కళ్యాణ మండపంలో..

స్థానిక కాకతీయకళ్యాణ మండపంలో మునిసిపల్ మాజీ చైర్మన్ ఎలినేడి రామస్వామి అధ్యక్షతన సోమవారం గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సీ ఎన్నికల ఓటు నమోదుపై కూటమి నేతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదు మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో ఓటర్లనునమోదు చేయించటంలో కూటమినేతలు ముందుండాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున ఓట్ల నమోదును వేగవంతం చేయాలన్నారు. కూటమి నేతల సమిష్టి పోరాట ఫలితంగానే అసెంబ్లీ ఎన్నికల్ల 164 సీట్లు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్నివిధాలా మేలు చేసేందుకు కృషి చేస్తుందన్నారు. పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే కన్నాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్ర ప్రసాదు విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాదు విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నారన్నారు. విద్యాపరంగా ఎంతో సేవ చేస్తున్నారని, ఆయనను శాసన మండలికి తప్పకుండా పంపించాలని కోరారు. కార్య క్రమంలో చౌట శ్రీనివాసరావు, బత్తుల నాగేశ్వర రావు, అంకాళ్ళ ప్రభుదాసు పాల్గొన్నారు.

వైభవంగా 'పల్లె పండుగ'

- గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

దుర్గి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఓబులేశునిపల్లె, రాజానగర్, గజాపురం గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన నిర్వహించారు. ఎంపీపీ యేచూరి సునీతా శంకర్ మాట్లాడుతూ ఓబులేశునిపల్లె గ్రామానికి రూ. 15 లక్షలు, రాజానగర్, గజాపురం గ్రామాలకు చెరో రూ. 20 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు విడుదలైనట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జానకిరామయ్య, ఏవో శివప్రసాద్, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల : పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా సోమ వారం అన్ని గ్రామాల్లో ఆమోదం తెలిపిన రోడ్ల నిర్మాణానికి కూటమి నేతలు, అధికారులు శంకుస్థాపన చేశారు. జూలకల్లు, జానపాడు, గుత్తికొండతో పాటు అన్ని గ్రామాలలో కూటమి నేతలు శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

నకరికల్లు: మండలంలో గుండ్లపల్లి గ్రామంలో సోమవారం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి తిరుపతమ్మ ఆలయం వరకు రూ.15 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న సీసీ రోడ్డుకు, బాలాజీనగర్ తండాలో రూ.200 లక్షల అంచనావ్యయంతో సోమవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో పీఎస్‌లు పీ సంజయ్ కృష్ణ, ఇమ్మానియేలు దాసు పాల్గొన్నారు.

ముప్పాళ్ళ : పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రుద్రవరం గ్రామంలో రూ. 10 లక్షలు, తొండపిలో రూ.9.5 లక్షల అంచనాతో సీసీ రోడ్లు నిర్మాణాలకు అధికారులు శంకుస్థాపన చేశారు. కార్యక్ర మంలో ఎంపీడీవో పీజే విలియమ్స్, ఏపీవో ఏడుకొండలు, పలువురు మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల నేతలు పాల్గొన్నారు.

గురజాలటౌన్: మండలంలోని పాత అంబాపురంలో రూ. 10 లక్షలతో, కొత్త అంబాపురంలోనూ రూ. 10లక్షలతో నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు బత్తుల మల్లారెడ్డి, శివారెడ్డి, బసివిరెడ్డి, మాదవరెడ్డి, గూడూరి నాగేశ్వరరావు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అచ్చంపేట: మండలంలోని కస్తాల గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రూ. 2.30 లక్షలతో నిర్మించిన పశువుల షెడ్డుకు శంకు స్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు సిబ్బంది రమణమూర్తి, హనుమంతరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు కూటమి సర్కార్ శ్రీకారం

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


కట్టావారిపాలెంలో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లిరూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమిసర్కార్ శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని కట్టావారిపాలెం, కంటెపూడి, భీమవరం గ్రామాల్లో సోమవా రం జరిగిన పల్లెపండుగ వారోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కూటమి పాలనలో అభివృద్ధి ఎలా ఉంటుందో పల్లె ప్రజలు చూస్తారన్నారు. గ్రామ సభల్లో ఆమోదించిన 30 వేల పనులను ప్రారంభం కానున్నాయని అన్నారు. కట్టావారిపాలెం, కంటెపూడి, భీమవరం గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కన్నా భూమి పూజచేశారు. కార్యక్రమంలో కట్టావారిపాలెం, భీమవరం సర్పంచ్‌లు నువ్వుల రాంబాబు, నిశనం యోన, భీమవరం ఉపసర్పంచ్ వెంకటసుబ్బయ్య, టీడీపీ నేతలు నరసింహారావు, రాంబాబు, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.


పెదకూరపాడులో శిలాఫలకాన్ని ఆవిష్కస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ● సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

పెదకూరపాడు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. సోమవారం పెదకూరపాడులోని అంబేద్కర్ విగ్రహం నుంచి పాలకేంద్రం వరకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ రూ.50 లక్షల నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. పల్లెపండుగ వారోత్సవాలను పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మండల టీడీపీ నేతలు పలువురు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే గారపాడు రాక .. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఈనెల 15వ తేదీ మండలంలోని గారపాడులో జరిగే పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొంటారని మండల టీడీపీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.


సుబ్బారావు భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పెరవలి మృతికి యరపతినేని నివాళి

పిడుగురాళ్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీరాపురం గ్రామానికి చెందిన పెరవలి సుబ్బారావు సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యరపతినేని గ్రామానికి విచ్చేసి సుబ్బారావు భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు సుధాకర్‌ను, మనుమడు తమిళనాడు రాష్ట్ర పుట్టగొడుగుల పరిశ్రమలశాఖ కమిషనర్ శాఖమూరి చంద్రశేఖర్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కంచేటి శివ, పర్వతనేని రామారావు, కడియాల రామారావు, జంపని శ్రీనివాసరావు, మోపర్తి ప్రకాష్ పాల్గొన్నారు.

రంగానాయక్ మృతి బాధాకరం

మాచర్ల రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అచ్చమ్మకుంటకు చెందిన టీడీపీ సీనియర్ నేత రమావత్ రంగానాయక్ మృతి బాధాకరమని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారునాయక్ అన్నారు. సోమవారం ఆయన గ్రామానికి చేరుకొని రంగానాయక్ భౌతికకాయానికి నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జీవ్లానాయక్, ఆర్ చిన్నా నాయక్, లక్ష్మయ్య, బాలు, దేవ్లానాయక్, రాంసింగ్, దుర్గయ్య పాల్గొన్నారు.

మృతదేహం వివరాలు లభ్యం

దుర్గి, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వివరాలు తమకు లభ్యమైనట్లు దుర్గి ఎస్‌ఐ సుధీర్‌కుమార్ తెలిపారు. దుర్గి శివారులోని బుగ్గవాగు రిజర్వాయర్‌లో బాగా ఉబ్బిపోయి, గుర్తుపట్టలేని స్థితిలోవున్న ఓ మృతదేహం సోమవారం పోలీసులకు లభ్యమైంది. మృతుడు మాచర్ల పట్టణానికి చెందిన వేమునూరి వెంకటేశ్వర్లు(38)గా గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. వెంకటేశ్వర్లు కారు డ్రైవర్‌గా పనిచేస్తుండేవాడు. మాచర్ల పట్టణ ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ లావణ్య మృతదేహానికి పోస్టుమార్టం జరిపారు. కార్యక్రమంలో వీఆర్వో వెంకటేశ్వర్లు, రైటర్ గోపి, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు లాటరీ ప్రశాంతం

క్రోసూరు, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): క్రోసూరు ఎక్సైజ్‌స్టేషన్‌పరిధిలో మద్యంషాపుల కేటాయింపు లాటరీలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎక్సైజ్ సీఐ తులసీ తెలిపారు. సోమవారం తులసీ విలేకరులతో మాట్లాడుతూ మొత్తం 10షాపుల లాటరీ విజేతల పేర్లను వెల్లడించారు. స్టేషన్ పరిధిలోని 71వ నెంబరు షాపును సురప్రసాదు, 72 షాపును వై.శ్రీనివాసరావు, 73వ షాపును షేక్ చినజానీబాషా, 74వషాపును వెంకటగురు, 75వ షాపును ఆకుల శివ కృష్ణ, 76 నెంబరు షానును అనీల్‌కుమార్, 77వషాపును వెంకటశివప్రసాదు, 78వ షాపును పొన్నెకంటి రవిచంద్ర శేఖర్, 79వ షాపును కేవీఎల్ వరప్రసాదు, 80వ షాపును శివప్రసాదులు లాటరీలో దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. విజేతలు ఆరవ వంతు లైసెన్స్ ఫీజును వెంటనే చెల్లించారని, 16వ తేదీ నుంచి షాపులు ప్రారంభమవుతాయని తెలియ జేశారు. క్రోసూరు నాలుగు, అచ్చంపేట నాలుగు, బెల్లంకొండ మండలాల్లో నాలుగు షాపుల కేటాయింపు జరిగినట్లు తెలిపారు. షాపులు ఎక్కడెక్కడ ప్రారంభించేది సంప్రదింపులు జరుగుతున్నాయయని ఎక్సైజ్ సీఐ తులసీ తెలిపారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వద్దు

- ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
- పెదకూరపాడులో గ్రీవెన్స్ నిర్వహణ


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారు లను హెచ్చరించారు. పెదకూరపాడులోని ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాల్లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి నెల పెదకూర పాడులో ప్రజావేదికను నిర్వహిస్తానని, ప్రజల న్యాయబద్ధమైన సమస్యలు వేగంగా పరిష్కార మయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికశాతం రెవెన్యూ పరమైన సమస్యలు ఉంటున్నాయని వీటినంత త్వరగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సంబంధించి 63, పింఛన్‌లపై 66, విద్యుత్‌శాఖపై 14, ఆర్‌డబ్ల్యూఎస్‌పై 12 ఫిర్యాదులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి రాజు, తహసీల్దార్ డానియేలు, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

● భారతదేశంలో విద్య, భాష వంటి కీలకమైన విషయాల్లో మన పద్ధతులు శాశ్వతంగా ఉంటాయి. కానీ ఇక్కడి వివాహ వ్యవస్థ చాలా పటిష్ఠంగా ఉంది. భార్యాభర్తల మధ్య కంటికి కనబడని బలమైన బంధం, పిల్లలనే బాధ్యతలు ఈ వ్యవస్థను మరింత బలోపేతం చేశాయి. దీనిని మార్చడం కంటే ఇటువంటి వ్యవస్థలో ఇమిడిపోవడం ఉత్తమం.
- మాక్స్‌ముల్లర్

● భారత దేశాన్ని ఎవరూ ఏమీ చేయలేరు. దీనికి కారణం దేశానికి సరిహద్దులో సైనిక రక్షణ, దేశంలో బలమైన కుటుంబ వ్యవస్థ ఉండటమే. - మహాత్మాగాంధీ

పెద్దలు.. పెళ్ళిళ్ళు..



● సినీ భ్రమ నుంచి యువత బయటకు..

సినిమాల్లో ఎక్కువ శాతం ప్రేమకు సంబంధించినవే ఉంటున్నాయి. వీటిపై యువత ఎక్కువగా ఆకర్షితులవుతుంది. సినిమాల్లో మాదిరిగానే జీవితం ఉంటుందని భ్రమలో ఉంటారు. కానీ వాస్తవ జీవితంలో అవి ఏమీ కనబడవు. నిజానికి యుక్తవయస్సులో తమ జీవిత భాగస్వామిని, కుటుంబ జీవితాన్ని ఎంచుకునే శక్తి యువతకు ఉండదనే చెప్పాలి. కొంత మంది ఆకర్షణనే ప్రేమగా భావిస్తారు. ఆకర్షణ తగ్గగానే వారి మధ్య ఉన్న బంధం బలహీన మవుతుంది. దీంతో వారు విడిపోతున్నారు. ఎక్కువగా ఈ మధ్య ఇటువంటివే జరుగుతు న్నాయి. అందుకే వీటిని చూస్తున్న యువత తమ ఆలోచనలను మార్చుకుందనే చెప్పాలి. అంతేగాక తల్లిదండ్రులను ఎదిరించి వారి మద్ద తు లేకుండా పెళ్లి చేసుకున్న వారి ఇబ్బందులను కూడా చూస్తున్నారు. దీంతో ఎక్కువ మంది యువత పెద్దలు కుదిర్చిన వివాహల వైపే మొగ్గుచూపుతున్నారు. ప్రేమ అయినా, కుదిర్చిన సంబంధాలు అయినా పెద్దల సమక్షంలో జరిగిన పెళ్లిల్లు మాత్రమే బలంగా ఉంటాయి. అందుకే ప్రేమ జంటలు తల్లిదండ్రులను ఒప్పించు కున్న తర్వాతే వివాహం చేసుకోవాలని పెద్దలు చెబుతుంటారు.



● వివాహాలపై మారుతున్న యువత ధోరణి
● భాగస్వామి ఎంపికలో తల్లిదండ్రులదే తుది నిర్ణయం
● ప్రస్తుతం జరుగుతున్న వివాహాల్లో 93 శాతం అలాంటివే

● కులాంతరం అనేకంటే.. అత్యాచారమే మేలు

మిగిలిన వారికంటే కులాంతర, మతాంతర వివాహలు చేసుకున్న జంటలు ఎక్కువగా కష్టాలు పడుతుంటారు. వీరిని ఇరు కుటుంబాలు అంగీకరించవు. మరోవైపు జంటల తల్లిదండ్రులను కూడా బంధువులు దూరంగా పెడుతున్నారు. దీంతో వివాహం చేసుకున్న వారు, వారి తల్లిదండ్రులు జీవితాంతం అనేక అవమానలను అనిభవిస్తున్నారు. అందుకే ఇలాంటి జంటల మధ్య ఏదైనా సమస్య వస్తే తన కూతురు కులాంతర వివాహం చేసుకుంది అనే కంటే అత్యాచారానికి గురైంది అని కేసు పెట్టడానికి ముందుకు వస్తున్నారు అంటే వీటిపై పెద్దలు ఎంత వ్యతిరేఖంగా ఉన్నారో అర్థమతుంది. ఢిల్లీలోని 7 జిల్లా కోర్టులో నమోదైన 600 అత్యాచారం కేసుల్లో 460 కేసుల తీర్పులను పరిశీలిస్తే ఈ విషయం వాస్తవమేనని తేల్చారు. ఈ కేసుల్లో దాదాపు 40 శాతం సమ్మతి ఉన్న జంటలు పెట్టుకున్న కేసులేనని తేలింది. అంటే తమ పిల్లలు కులాంతర, మతాంతర వివాహలు చేసుకున్నారు అనేకంటే తమ కూతురు అత్యాచారం, అపహరణకు గురైందని కేసు పెట్టడంలో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పడానికి తలిదండ్రులు సిద్ధపడుతున్నారు.

● దాడులతో రహస్యంగా

కులాంతర వివాహలు చేసుకున్న జంటల్లో ఎక్కువ మంది దాడులకు బయపడుతుంటారు. అందుకే ఇటువంటి వివాహాలు చేసుకున్న వారు తమ వివరాలు ఎక్కడ బయటకు వస్తాయో అనే భయంతో పెళ్లి సర్టిఫికెట్ తీసుకోవడం లేదని రుక్మిణి చేసిన సర్వేలో తేలింది.

● కులానికే ప్రాధాన్యం..

యువత కూడా ప్రస్తుతం కులాంతర, మతాంతర వివాహలపై అనాసక్తి చూపుతున్నారు. వీటిపై పట్టింపు లేదని పైకి చెబుతున్నా గణాంకాలు మాత్రం వేరేలా ఉన్నాయి. 2015లో మ్యాట్రిమన్ల సైట్లలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న 1000 మంది యువతలో సగం మంది కులం గురించి పట్టింపు లేదని చెబుతూనే పెళ్లి నాటికి అదే కులానికి చెందిన వారిని మాత్రమే ఎంచుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

మతాంతర వివాహలు అంతంతే

2014లో దాదాపు 70 వేల జంటలపై కుల, మతాంతర విషయాలపై ప్రత్యేక సర్వే నిర్వహించింది. వీరిలో పట్టణ ప్రాంతాల్లో 10శాతం కులాంతర, 5 శాతం మతాంతర వివాహలు మాత్రమే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వీరి సంఖ్య పెద్దగా కనబడ లేదు. ఆర్థిక పరమైన అసమానతలు ఉన్నా కొద్దిరోజుల తర్వాత తల్లిదండ్రులు వివాహాలను అంగీకరి స్తున్నారు. కానీ కులాంతర, మతాంతర వివాహలు చేసుకున్న వారిని మాత్రం అంగీకరించడం లేదని, అంతేగాక బంధువులు ఇళ్లలో జరిగే కార్యక్రమాలకు దూరంగా ఉంచుతున్నారని ఇటువంటి వివాహలు చేసుకున్న వారు సర్వే బృందంతో పంచుకున్నారు.

ప్రేమ పెళ్లిళ్లు..

ప్రేమ వివాహంలో సంతోషంగా ఉన్న 3 శాతం జంటల్లో ఎక్కువ శా తం ఒకే వృత్తికి చెందిన వారు ఉండటం విశేషం. వీరిలో అధికంగా డాక్టర్లు ఉన్నారు. మిగిలిన వాటిలో బంధుత్వంలో కూడిన ప్రేమ వివాహలు, సన్నిహిత కుటుంబాల పిల్లల మధ్య జరిగేవి ఉంటున్నాయి. తక్కువ చదువుకున్న అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్న దంపతులు సాన్నిహిత్యంగా ఉన్నారని సర్వేలో పేర్కొనడం మరో విశేషం.

గుంటూరు(తూర్పు), అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి) : రుగ్వేదాన్ని ఆంగ్లంలోకి అనువదించిన బ్రిటీష్ మేధావి మాక్స్‌ముల్లర్ 1856లో తన భార్యకు రాసిన ఉత్తరంలోని సారాంశ మైనా, స్వాతంత్ర్య పోరాట సమయంలో గాంధీ చేసిన పై వ్యాఖ్యలను చూస్తే మన దేశంలో వివాహ వ్యవస్థకు ఎంతటి విశిష్టత, ప్రాముఖ్యత ఉందో తెలుసు కోవచ్చు. ఆయా మతాలకు అనుగుణంగా వివాహం జరిగే విధానం మారవచ్చుకాని, ఆ తర్వాత వారి జీవన విధానంలో, కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఎటువంటి మార్పు ఉండదు. ఇది భారతీయులుగా మనం చేసుకున్న గొప్పతనం అనే కంటే వాటిని నిర్ణయించే పెద్దలదే అని చెప్పాలి. ఎందుకంటే పెళ్లికి సంబంధించి జరిగే ప్రతి తంతులో ఒకటికి పదిసార్లు ఆలోచించి పెద్దలు తీసుకునే నిర్ణయాలే వాటిని ఇంత బలోపేతం చేస్తాయి. అందుకే సాంకేతికంగా ఇంత అభివృద్ధి చెందినా వివాహలు మాత్రం పెద్దలు తీసుకునే నిర్ణయాలకు అనుగుణం గానే జరుగుతు న్నాయి. ఇప్పుడు ఇదే విషయాన్ని సర్వేలు కూడా ధృవీకరిస్తున్నాయి. ఏ వయస్సులో పెళ్లి చేసుకోవాలి.. పిల్లలకు ఏమి కావాలి.. ఎటువంటి భాగస్వామి అయితే బాగుం టుంది అనే విషయాలపై తల్లిదండ్రులకు పూర్తి అవగాహన ఉంటుంది. అందుకు యువత పెళ్లి విషయాన్ని తల్లిదండ్రుల నిర్ణయానికే అప్పగిస్తున్నారు.

ఆధునిక పోకడలతో కేసులు

ప్రస్తుతం డేటింగ్, లివింగ్ టు గెదర్, లివింగ్ సెషన్, లివింగ్ సీజన్ అంటూ అనేక పాశ్చత్య పోకడలు మన జీవితాల్లోకి వచ్చాయి. పెళ్లే కాదు ఇద్దరు కలిసి ఉండటానికి ఇవి కూడా మార్గాలు అని చెప్పే ప్రయత్నం చేశాయి. కానీ ఇవి అవి అంతగా ముందుకు వెళ్లలేకపోయాయి. యువతను అంతగా ప్రభావితం చేయలేకపోయాయి. ఇటువంటి బంధాలు రోజులకే పరిమితం అవుతున్నాయి.

ఆకర్షణ తగ్గగానే ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. కొంత మంది అయితే కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగు తున్నారు. కానీ వందల మంది మధ్యలో జరిగే వివాహ వ్యవస్థలో ఇటువంటివి ఏమి కనబడవు. ఏదైనా సమస్య వస్తే పరిష్కరించడానికి పెద్దలు ఎలాగూ ఉంటారు. కాస్త కొత్తదనం తగ్గేలోపు పిల్లలు అనే బాధ్యత వస్తుంది.

అందుకే ఇటువంటి వివాహ బంధాలు నూరేళ్లు ఉంటున్నాయి. అందు కేనేమో ప్రస్తుత యువత ప్రేమ విషయంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా.. పెళ్లి విషయాన్ని మాత్రం పెద్దలకే వదిలేస్తున్నారు.

బలం చేకూర్చిన సర్వే నివేదికలు

భారతీయ వివాహం, సహచర్యం, ప్రేమ, పెళ్లి వంటి అంశాలపై సీనియర్ పాత్రికేయురాలు రుక్మిణీ కలిమచ్చి తన బృందంతో 2018-2021 నుంచి 25 సంవత్సరాలు దాటిన 1లక్షా 60వేల మంది జంటలపై సర్వే చేసింది.

వీటిలో పెద్దలు కుదిర్చిన వివాహలే 93 శాతం ఉన్నాయని తేల్చింది. 5శాతం ప్రేమ వివాహలు, 2 శాతం పెద్దల అంగీకారంతో కుదిరిన ప్రేమ వివాహలు, ఇతర బంధాలు మరో 2శాతంగా ఉన్నట్లు ధృవీకరించారు. ఇదే బృందం 85 సంవత్సరాల వయస్సు కలిగిన దంపతుల నుంచి వివరాలు సేకరించగా వారిలో దాదాపు 95 శాతం పెద్దలు కుదిర్చిన వివాహలే ఉన్నాయి. అంటే తరాలు మారినా వివాహం విషయంలో తీసుకునే నిర్ణయాల్లో ఎటువంటి మార్పులేదనే వాస్తవాలు నివేదికలు ద్వారా స్పష్టమవుతున్నాయి.

● సంప్రదాయంగానే జరగాలి



ప్రేమ అయిన పెద్దలు కుదిర్చినదైనా ఆయా సంప్రదాయ లకు అనుగుణంగా పెళ్లిళ్లు జరగాలి. అటువంటివే నిలబడతాయి. భారతీయ వివాహ వ్యవస్థ ప్రపంచ దేశాలకు ఆదర్శనీయంగా తీర్చిదిద్ద బడింది. పిల్లలు కూడా తల్లిదండ్రులు అంగీకరించేలా ప్రయత్నం చేయాలేగాని ఎవరూ లేకుండా వివాహలు చేసుకోరాదు. పెద్దవారు కూడా పిల్లలు మనసెరిగి వారికి ఇష్టమైన వివాహలను అంగీకరించేలా ఉండాలి. అప్పుడే భవిష్యత్‌లో ఎటువంటి ఇబ్బందులు రావు.

- కోటా నాగరాజుశర్మ, టీటీడీ వేదపండితులు, సామాజిక విశ్లేషకులు, గుంటూరు

● విభేదాలు.. కేసులు



చాలామంది ప్రేమజంటలు వెంట తెచ్చుకున్న డబ్బులు అయిపోగానే వారి మధ్య విభేదాలు మొదలవుతాయి. వెంటనే కేసులంటూ మాదగ్గరకి వస్తారు. తల్లిదండ్రుల వద్ద ఇబ్బందు లు రాలేదని చెబుతారు. మేము కూడా కేసుల వరకు వెళ్ల కుండా కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగిస్తాం. అలాగే పెళ్లి చేయమని వచ్చే జంటలకు కూడా తల్లిదండ్రుల అంగీ కారం ఉంటే మంచిదని సర్దిచెబుతాం. చాలామంది మొదట్లో వినరు. ఆ తర్వాత మీరు చెప్పిందే నిజమని అంటుంటారు.

- పల్లపు కృష్ణ, పీపీ, గుంటూరు జిల్లా కోర్టు

వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 2 గంటల ఆలస్యం



- అప్పికట్ల వరకు వెనక్కు

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నెంబరు. 20702 తిరుపతి - వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులను తీవ్ర అసౌకర్యానికి గురి చేసింది. సోమవారం మధ్యాహ్నం 3.15 గంటలకు తిరుపతిలో బయలుదేరిన ఈ రైలు రాత్రి 7.45 గంటలకు గుంటూరు రైల్వేస్టేషన్‌కు చేరుకొని 7.50కి సికింద్రాబాద్ బయలుదేరాల్సి ఉన్నది. అయితే మాచవరం - నిడుబ్రోలు రైల్వేస్టేషన్ల మధ్యన రైలుమార్గం కుంగిపోవడంతో రైలుని మాచవరంలో గంటకు పైగా నిలిపేశారు. అనంతరం అప్పికట్ల వరకు వెనక్కు మళ్లించి అప్‌లైన్‌లో తీసుకొచ్చారు. ఈ కారణంగా రాత్రి 9.40 గంటల సమయంలో గుంటూరు రైల్వేస్టేషన్‌కు చేరుకొన్నది. దాదాపుగా రెండు గంటల ఆలస్యం కావడంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ రైలుకు గుంటూరు వరకు కేవలం అల్పాహారం మాత్రమే పంపిణీ చేస్తారు. అయితే రెండు గంటల ఆలస్యం కావడం వలన ఆహారం కోసం ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. ఈ రైలు రాత్రి 11.30 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకోవాల్సి ఉండగా 2 గంటల ఆలస్యం కారణంగా అర్ధరాత్రి 1.30 గంటలకు చేరుకోవచ్చని రైల్వేవర్గాలు అంచనా వేశాయి. కాగా మంగళవారం వందేభారత్ సర్వీసు లేకపోవడం కొంతవరకు మంచిదైంది. ఒకవేళ ఉంటే మంగళవారం కూడా ఈ రైలు ఆలస్యంగా నడపాల్సి వచ్చేది.

టీవీ అండ్ ఫిలిం స్టడీస్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెదకాకాని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో టీవీ అండ్ ఫిల్మ్ స్టడీస్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ జె మధుబాబు సోమవారం తెలిపారు. రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేషన్ విధానంలో ఈ కోర్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిలిం మేకింగ్‌లో ఆసక్తి ఉన్నవారు, సినిమా రంగంపై సమగ్ర అవగాహన పెంచుకోవాలనుకునే వారు దరఖాస్తులు చేసుకోవచ్చని వివరించారు. ఈ కోర్సులో డాక్యుమెంటరీ, ఆర్ట్ ఆఫ్ ఫిల్మ్ డైరెక్షన్, క్రియేటివ్ లైటింగ్, ఎడిటింగ్, స్క్రీన్ రైటింగ్, స్టోరీ బోర్డ్, సినిమాటోగ్రఫీ, ఫిలిం గ్రామర్ వంటి సబ్జెక్టులను బోధిస్తామన్నారు. యూజీసీ ఆదేశాల మేరకు నూతన విద్యా విధానంలో బోధనతో పాటు 50 శాతం ప్రాక్టికల్స్ ఉంటాయన్నారు. ఈ కోర్సులో ప్రవేశాలు పొందేందుకు ఏదైనా డిగ్రీ కోర్స్ ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు. కోర్సులో ప్రవేశాలకు, మరిన్ని వివరాలకు 9393110848 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని డాక్టర్ మధుబాబు సూచించారు.

భారీ వర్షాలకు విద్యుత్‌శాఖ కంట్రోల్ రూమ్

● టోల్ ఫ్రీ నెంబర్ 1912కు కూడా ఫోన్ చేయెచ్చు

గుంటూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : వాయుగుండం కారణంగా కుండ పోత వర్షాలకు జిల్లాలో విద్యుత్‌శాఖ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఇన్‌చార్జ్ ఎస్‌ఈ కేవీఎల్ఎన్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌పరమైన సమస్యలు, అంతరాయాలు వంటి ఫిర్యాదుల కోసం 9440817526 నెంబర్‌తో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అంతేగాక విద్యుత్ సమస్యలపై టోల్ ఫ్రీ నెంబరు 1912 కు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో తడిచిన విద్యుత్‌స్థంభాలు తాకవద్దని, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద మంటలు లేదా శబ్ధాలు వచ్చినప్పుడు కంట్రోల్ రూమ్‌కు సమాచారం తెలియజేయాలని కోరారు. గృహాల్లో కూడా విద్యుత్ పరికరాలు వినియోగించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఫోర్జరీ సంతకాలతో అగ్రిమెంట్ సృష్టించి బెదిరింపు

● అడిగినంత బ్రోకరేజి ఇవ్వలేదని మోసం

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : తాను విక్రయించిన పొలానికి మీడియేటర్ గా వ్యవహరించిన వ్యక్తికి అడిగినంత బ్రోకరేజి ఇవ్వలేదనే కారణంగా తన పొలానికి ఫోర్జరీ సంతకాలతో తప్పుడు అగ్రిమెంట్లు సృష్టించి తనను బెదిరిస్తున్నాడని గోరంట్ల అన్నపూర్ణ నగర్‌కు చెందిన అల్లాడి ప్రసాదరావు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పొన్నెకల్లులోని ఐదు ఎకరాల భూమిని జూలై 10న 12.5 కోట్లకు విక్రయించేలా అగ్రిమెంటు కుదుర్చుకొని ఇందుకు గాను మూడు కోట్ల 50 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో మీడియేటర్‌గా ఉన్న వ్యక్తి ఎకరానికి రెండు లక్షలు చొప్పున బ్రోకరేజ్ ఇవ్వాలని అడగ్గా అంత ఇవ్వనని చెప్పినందుకు తన పొలా నికి 2018లో తాను ఆయనకు కోటిన్నరకు విక్రయించేలా ఒప్పందం చేసుకున్నానని అం దులో కోటి 25 లక్షలు తనకు ఇచ్చినట్లుగా తప్పుడు ఒప్పంద పత్రం సృష్టించి మోసపూరితంగా తనను బెదిరిస్తున్నాడని ప్రసాదరావు ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని, తనకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరారు.

ఏపీ లాసెట్ 2024 నోటిఫికేషన్ విడుదల

పెదకాకాని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ లాసెట్, పీజీ లాసెట్ 2024కు సంబంధించిన అడ్మిషన్స్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి సత్యనారాయణ తెలిపారు. ఏపీలోని న్యాయశాస్త్ర కళాశాలలో ఈ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రవేశాల కౌన్సెలింగ్, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే గంగాధరరావు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి 20 వరకు వెబ్ కౌన్సెలింగ్, రిజిస్ట్రేషన్ నమోదు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు వెబ్ ఆప్షన్స్ ద్వారా ఈ నెల 22 నుంచి 25 వరకు కళాశాలలను ఎంపిక చేసుకోవచ్చని, వెబ్ ఆప్షన్‌లో మార్పులు ఈ నెల 26న చేసుకోవచ్చనని పేర్కొన్నారు. అలాగె స్పెషల్ కేటగిరీకి చెందిన అభ్యర్థులు ఈ నెల 19 న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ప్రవేశాల విభాగం వద్ద ఏపీ లాసెట్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ నెల 28న అడ్మిషన్ల అలాట్ మెంట్ జరుగుతుందని తెలిపారు. ఆయా కళాశాలలో ప్రవేశం పొందిన అభ్యర్థులు ఈ నెల 29, 30 తేదీలలో హాజరు కావాలని సూచించారు.



లాసెట్ కౌన్సెలింగ్, రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను విడుదల చేస్తున్న వీసీ ఆచార్య కే గంగాధరరావు, ఆచార్య సత్యనారాయణ తదితరులు.

మద్యం లాటరీలో భార్యాభర్తల అదృష్టం

పెదకూరపాడు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలో సోమవారం పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు, పెదకూరపాడు ఎక్సైజ్ స్టేషన్‌ల పరిధిలో 20 మద్యం దుకాణాలకు లాటరీ లాటరీ నిర్వహించారు. ఈ లాటరీలో విజయవాడకు చెందిన యంద్రాతి శ్రీనివాసరావుకు ఐదు మద్యం దుకాణాల అదృష్టం వరించింది. పెదకూరపాడు ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లోని 121, 123, 124, క్రోసూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బెల్లంకొండ మండలంలో ఒకటి, క్రోసూరు మండలం ఒక మద్యం దుకాణాన్ని లాటరీలో శ్రీనివాసరావు గెలుచుకున్నారు. అమరావతిలో శ్రీనివాసరావు సతీమణి శివ కుమారి పేరుతో కూడా మరో మద్యం దుకాణం లాటరీలో వారి వశమైంది. నియోజక వర్గం మొత్తంలో 20 మద్యం దుకాణాలకు గాను ఆరు మద్యం దుకాణాలు ఒకే వ్యక్తి పేరుతో ఐదు, సతీమణి పేరుతో మరొకటి రావటంతో శ్రీనివాసరావు గొప్ప అదృష్ట వంతుడంటూ నియోజక వర్గ ప్రజలు పేర్కొంటున్నారు. సిండికేట్‌గా ఏర్పడి అధిక మొత్తంలో మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకున్నా సిండికేట్లకు నిరాశే మిగిలింది.

వీవీఐటీలో పొట్టేల్ చిత్ర బృందం సందడి

పెదకాకాని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : యువచంద్రకృష్ణ, అనన్య నాగళ్ల జంటగా సాహిత్ మోత్కూరి దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న చిత్రం "పొట్టేల్" ఈ నెల 25వ తేదీన విడుదల కానుంది. ఈ చిత్రం ప్రచార కార్యక్రమంలో భాగంగా చిత్రబృందం హీరో యువచంద్రకృష్ణ, అనన్య నాగళ్ల, నటుడు నోయల్, డైరెక్టర్ సాహిత్ వీవీఐటీ కళాశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా హీరో యువచంద్రకృష్ణ మాట్లడుతూ పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు పడే కష్టమే ఇతివృత్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించామనీ, విద్యార్థులు ఈ చిత్రాన్ని తప్పకచూడాలని కోరారు. యువతను అలరించే అన్ని అంశాలను ఈ చిత్రంలో పొందుపరిచినట్లు తెలిపారు. వీవీఐటీ విద్యార్థి గాయత్రి తాను పెన్సిల్‌తో గీసిన చిత్రాన్ని హీరో, హీరోయిన్‌లకు అందించింది. అనంతరం విద్యార్థులతో కలసి గీతాలాపన, నృత్యాలు, సెల్ఫీలతో సందడి చేశారు.



వీవీఐటీ విద్యార్థి గాయత్రిని అభినందిస్తున్న చిత్రం బృందం

లారీ ఢీకొని యువకుడి మృతి

నరసరావుపేట రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటప్పకొండ వద్ద ఓ యువకుడిని ఎదురుగా వస్తున్న డీసీఎం లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్ ఎస్‌ఐ కిషోర్ ఈ విషయమై సంప్రదించగా గోనెపూడికి చెందిన కొండ అనిల్ (24) వ్యక్తిగత పనుల నిమిత్తం స్వగ్రామం గోనెపూడి నుంచి వెళ్తుండగా కోటప్పకొండ వద్ద ఎదురుగా వస్తున్న డీసీఎం లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నాలుగు చక్రాల ఆటో ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

వినుకొండ టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నాలుగు చక్రాల ఆటో ద్విచక్రవాహనాన్ని ఢీకొనటంతో ఇద్దరు గాయపడిన సంఘన మండల పరిధిలోని నరసరావుపేట రోడ్డులోని చెక్కవాగు సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలను ప్రకారం శావుల్యాపురం మండలం బొందిలిపాలెం గ్రామానికి చెందిన గొల్లపూడి ఎలీషా, ఎరిక్సన్ బాబు ద్విచక్రవాహనంపై వినుకొండలో పనులు ముగించుకుని స్వగ్రామానికి వెళ్తుండగా వెనుకవైపు నుంచి ఆటో వచ్చి ఢీకొంది. ప్రమాదంలో ఎరిక్సన్ బాబుకు ఎడమకాలుకు తీవ్రగాయం అవ్వటంతో స్థానికులు ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. దీనిపై ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సమీర్ భాష తెలిపారు.

రాష్ట్రస్థాయి ఖో-ఖో జట్టుకు
శంకర భారతీపురం విద్యార్థిని రంగమహాలక్ష్మి ఎంపిక


రాష్ట్ర ఖో - ఖో జట్టుకు ఎంపికైన రంగమహాలక్ష్మి

నరసరావుపేట రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇండియా రాష్ట్ర ఖో - ఖో జట్టుకు శంకర భారతీపురం జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థిని రంగమహాలక్ష్మి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పార్వతి తెలిపారు. ఈ నెల 5వ తేదీన ప్రకాశం జిల్లా జే పంగులూరులో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్ర ఖో-ఖో జట్టుకు శంకర భారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రంగమహాలక్ష్మి, 9వ తరగతి అండర్ 18 విభాగంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఎంపిక అయినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. తెలిపారు. ఈ బాలిక ఈ నెల 7వ తేదీ నుంచి సుబ్బారెడ్డి స్టేడియం, నెల్లూరులో శిక్షణ పొంది ఈ నెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరిగే సౌత్‌జోన్ జాతీయస్థాయి ఖేల్ ఇండియా ఖో-ఖో టోర్నమెంట్‌లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి.ఝాన్సీరాణి, షేక్ ఫాతిమా, పి.తిరుపతిరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్, సభ్యులు విద్యార్థిని అభినందించారు.



ఐదేళ్ల నిర్లక్ష్యం.. మిరప రైతులకు శాపం

నిలిపివేసిన శీతల గిడ్డంగి నిర్మాణం


నరసరావుపేట మార్కెట్ యార్డులో నిలిచిపోయిన శీతల గిడ్డంగి నిర్మాణం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

రైతుల ప్రయోజనాలను వైసీపీ సర్కార్ గాలికొదిలేసింది. ఐదేళ్ల నిర్లక్ష్యం మిరప రైతులకు శాపంగా మారింది. నరసరావుపేట మార్కెట్ యార్డులో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేపట్టిన శీతల గిడ్డంగి నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం నిలిపివేసింది. మిరప పండించే రైతుల ప్రయోజనాల దృష్ట్యా నరసరావుపేట మార్కెట్ యార్డులో నిర్మాణం చేపట్టిన గిడ్డంగి నిర్మాణాన్ని రైతులపై కక్ష కట్టినట్టుగా పనులను నిలిపివేసింది. రూ.5 కోట్లు నిధులు కూడా విడుదల చేశారు. నిర్మాణం ఫౌండేషన్ స్థాయి దాటింది. మిరప నిల్వ చేసుకునేందుకు ఎంతగానో ఈ గిడ్డంగి ఉపయోగ పడుతుందన్న రైతుల ఆశలపై నీళ్ళు చల్లారు. కూటమి పాలకులు గిడ్డంగి పనులను తిరిగి ప్రారంభించే ప్రయత్నం చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ యార్డు పరిధిలో రైతులు విస్తృతంగా మిరప సాగు చేస్తారు. మిరపకు ధర లేని సమయంలో రైతులు వారు పండించిన పంటను గుంటూరులోని శీతల గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. ఈ ప్రక్రియ రైతులకు ఆర్థిక ఇబ్బందులను తెచ్చి పెడుతున్నది. ఇక్కడ యార్డులో చేపట్టిన కోల్డ్ స్టోరేజి నిర్మాణం పూర్తిచేస్తే రైతులకు ఆర్థికభారం తగ్గుతుంది. వందలాది రైతుల ప్రయోజనకారిగా ఉన్న శీతల గిడ్డంగి నిర్మాణానికి ఎప్పటికి మోక్షం లభిస్తుందోనని వారు ఎదురు చూస్తున్నారు. కోల్డ్ స్టోరేజి నిర్మాణాన్ని పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.



ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలి

కలెక్టర్ అరుణబాబు


ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ పీ అరుణకుమార్, ఇతర అధికారులు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పీ అరుణబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా వ్యాప్తంగా 76 మంది అర్జీదారులు వినతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ అరుణబాబు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో నలుమూలనుంచి అర్జీదారులు ఇక్కడకి వస్తుంటారని అన్నారు. అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని సూచించారు. ఇందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిష్కారం చూపాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే వినాయకం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకులపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

పెదకూరపాడు నియోజకవర్గం లగడపాడులో దళిత యువకులపై దాడిచేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలిని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కే కృష్ణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు కంబాల ఏడుకొండలు, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం సీనియర్ నాయకులు నల్లపాటి రామారావు, కేఎన్‌పీఎస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఓర్సు శ్రీనివాసరావు, సీహెచ్ రాజశేఖర్, నాగి పోగు శ్రీను, ఖాశీం, రాహుడి రవి తదితరులు పాల్గొన్నారు.



వినికిడి పరీక్ష శిబిరానికి విశేష స్పందన: డీఎంహెచ్‌వో రవి

నరసరావుపేట లీగల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పల్నాడు బస్టాండ్ పాత గవర్నమెంట్ హాస్పిటల్‌లో సోమవారం నిర్వహించిన వినికిడి పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించినట్లు పల్నాడు జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ బి.రవి తెలిపారు. వైద్యశాలలోని జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో నేషనల్ ప్రోగ్రాం ఫర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ డెఫినెస్ కార్యక్రమంలో భాగంగా ఈ పరీక్షలు పరికరాల కోసం దరఖాస్తుల స్వీకరించడం కోసం నిర్వహించిన శిబిరంలో 98మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరికి త్వరితగతిన వినికిడి మిషన్లు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈపూరు పరిధిలో మద్యం షాపుల కేటాయింపులు

ఈపూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో మూడు మండలాలలో 9 మద్యం షాపులకు 238 దరఖాస్తులు వచ్చాయి. సోమవారం తీసిన లాటరీలో ఈపూరు మండలంలోని 111 నెంబరు షాపు యు.ఏడుకొండలు, 112 జాగర్లమూడి రామాంజినేయులు, బొల్లాపల్లి మండలంలోని 113 షాపును పాలడుగు మల్లేశ్వరరావు, 114 పెమ్మసాని రామకృష్ణారావు, 115 షాపును తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, రొంపిచర్ల మండలం 116షాపు పొందూరి వెంకటేశ్వర్లు, 117షాపు అడుసుమల్లి శ్రీనివాసరావు, 118 షాపు సూరే రవికుమార్, 119వ షాపు నెల్లూరి పాపారావులు దక్కించుకున్నట్లు సీఐ డీ వెంకటేశ్వర్లు తెలిపారు.





మోడల్ పాఠశాలలో పొగాకు వ్యతిరేక దినోత్సవం

రొంపిచర్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెడ్డిపాలెం మోడల్ పాఠశాలలో పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవినాయక్ మాట్లాడుతూ పొగాకు నమలటం, తాగటం వల్ల ఊపిరి తిత్తులు పాడవుతాయన్నారు. తాగేవారి పక్కన ఉన్న వారికి కూడా ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థులు వారి పరిధిలోని వారికి దీనిపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.









పార్కులో పడవేసిన తొలగించిన తెలుగు తల్లి విగ్రహం

నరసరావుపేటలో... తెలుగు తల్లికి అవమానం

- ఆర్‌యూబీ వద్ద ఉన్న విగ్రహాన్ని పీకేశారు
- అధికార పార్టీ నేత బరితెగింపు
- విలువైన స్థలంపై కన్ను

నరసరావుపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అధికారం మాది మమల్ని అడిగేదేవరు? అన్న రీతిలో నరసరావుపేటలో టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. స్టేషన్‌రోడ్డులోని ఆర్‌యూబీ వద్ద ఉన్న తెలుగుతల్లి విగ్రహాన్ని అధికార పార్టీకి చెందిన ఓ నేత నేతృత్వంలో రాత్రికి రాత్రే గుట్టు చప్పుడు కాకుండా పెకిలించి వేశారు. ఆర్‌యూబీ నిర్మాణం అనంతరం గాంధీ పార్క్ అభివృద్ధిలో భాగంగా తెలుగుతల్లి విగ్రహాన్ని అప్పటి తెలుగు దేశం కౌన్సిల్ ప్రతిష్టించింది. నాటి శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని 2018లో ఆవిష్కరించారు. విగ్రహం వద్ద పార్కును అభివృద్ధి చేశారు. గత ఐదేళ్ల పాలనలో పార్కును పాడుబెట్టారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం పార్కును అభివృద్ధి చేయడాన్ని విస్మరించింది. చివరకు తెలుగు తల్లి విగ్రహాన్ని తొలగించి వేశారు. విగ్రహం తొలగింపు వివాదస్పదంగా మారింది. తొలగించిన విగ్రహాన్ని పార్కులో కింద పడవేశారు. విగ్రహం ఉన్న స్థలం అత్యంత విలువైనది. దీనిపై కన్నేసిన అధికార పార్టీ నేత విగ్రహం తొలగిస్తే, స్థలాన్ని దక్కించుకోవచ్చన్న కుట్రకు తెరలేపారన్న ఆరోపణలున్నాయి. మునిసిపాలిటీ ఆధీనంలో ఉన్న విగ్రహం తొలగింపుపై మునిసిపల్ కమిషనర్ జస్వంత్ మాట్లాడుతూ విగ్రహం తొలగింపునకు ఎవరికీ అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో శిలాఫలకాన్ని కూడా అధికార పార్టీ నేత ఒకరు ఇష్టారాజ్యంగా మార్చేశారు. ఈ విషయంలో చర్యలు తీసుకోకపోవడంతో విగ్రహం తొలగింపు చేశారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విగ్రహం తొలగించడాన్ని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు మౌలాలి తీవ్రంగా ఖండించారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, విగ్రహాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.



తెలుగు తల్లి విగ్రహం తొలగించిన ప్రదేశం

ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించండి

ఎస్పీ కంచి శ్రీనివాసరావు

నరసరావుపేట లీగల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించడానికి తగుచర్యలు తీసుకోవాల్సిందిగా పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సోమవారం సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ అంశాలకు సంబంధించి 43 ఫిర్యాదులు ఈ కార్యక్రమంలో అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్యపై శ్రద్ధ వహించి నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. చిలకలూరిపేట సంజీవనగర్‌కు చెందిన మేలం రాజకుమారి తన భర్త మరణించాడని తమకు ఉన్న స్థలాన్ని ఆక్రమించాలనే దురుద్దేశంతో తులసమ్మ, మోషే, రాణి, కోటయ్య తదితరులు తమ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి తనను బెదిరిస్తున్నారని, తగు న్యాయం చేయాలని బాధితురాలు ఫిర్యాదు చేసింది. నరసరావుపేటలోని పోస్టల్ కాలనీకి చెందిన కాసు మహేష్ వర్ధన్‌రెడ్డి ఉద్యోగం కోసం తన స్నేహితుడైన నకరికల్లుకు చెందిన కోటి అనే వ్యక్తి ద్వారా సృజన నాయుడు మరికొంతమందికి రూ.2,30,000 కట్టామన్నారు. తదుపరి తనకు నకిలీ జాబ్ ఆఫర్ లెటర్ పంపించారని దీనిపై విచారించగా తాను మోసపోయినట్లు గుర్తించి డబ్బులు ఇచ్చిన వ్యక్తులకు ఫోన్‌చేయగా స్విచ్‌ఆఫ్ చేసి డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఫిర్యాదు చేశాడు. యడ్లపాడు మండలం జగ్గాపురం గ్రామానికి చెందిన కొనతం సంధ్యారాణి కాటూరి వైద్యశాలలో జీఎన్‌ఎంగా పనిచేస్తూ అదే వైద్యశాలలో క్రేన్ డ్రైవర్‌గా పని చేస్తున్న అప్పారావును ప్రేమించి పెళ్లి చేసుకుందని అప్పారావు తన వద్ద బంగారం అంతా తీసుకుని వెళ్లాడని తిరిగి అడుగగా బెదిరిస్తున్నాడని తాను అతని గురించి విచారించగా అతనికి అప్పటికే రెండు వివాహాలు జరిగినట్లు తెలిసిందని న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ఈపూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ అని, సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజాదర్బార్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఎక్కువగా పింఛన్లు,భూముల సమస్యలు, గ్రామాలలో డ్రెయినేజీ, వీధి లైట్లు వెలగడం లేదనే సమస్యలపై పిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయంలో సమస్యలు పరిష్కారం కావడంలేదని, పెట్టిన దరఖాస్తులు తిరస్కరిస్తున్నారని పిర్యాదులు వచ్చాయి. కొచ్చెర్లలో తన్నీరు రామకోటయ్యకు చెందిన సర్వే నంబరు 293-ఏ1లో 0.78 ఎకరాలు భూమిని గ్రామ సర్పంచ్ వేరే వారి పేరుపై ఆన్‌లైన్ చేయించారని బాధితుడు పిర్యాదు చేశాడు. బొమ్మరాజుపల్లికి చెందిన దేవరకొండ వీరమ్మ అనే వృద్ధురాలు వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తనకు పింఛన్ రాకుండా నిలిపివేశారని పిర్యాదుచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పడిన బాధల నుంచి విముక్తి పొందేందుకు కూటమి ప్రభుత్వం నమ్మకం రావాలంటే ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. గ్రామాలలో 3 సెంట్లు చొప్పున ఇచ్చి ఎన్టీఆర్ కాలనీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అగ్రహార భూముల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, టీడీపీ మండలాధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, ఐనాల కోటేశ్వరరావు, నర్రా కిశోర్, కాటం కోటేశ్వరరావు, వజ్జా సత్యనారాయణ, చింతకాయల వెంకట్రామయ్య, గోపు వీరాంజినేయులు, ఎంపీడీవో ప్రభాకరరావు, తహసీల్దారు ఏ నళిని, పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



ఈపూరు ప్రజా దర్బార్‌లో అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, అధికారులు

- ప్రజా సేవకే తన జీవితం అంకితం అని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. పని చేయని అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం పోటీపడే వారికి పోత్సాహకాలు అందజేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీవో కే ప్రభాకరరావు, తహసీల్దారు ఏ నళిని, పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసమూర్తి, ఏవో ఆర్ రామారావు, విద్యుత్ శాఖ ఏఈ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే పల్లె పండుగ

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పల్లెల్లో సమస్యల పరిష్కారానికే పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా సోమవారం నరసరావుపేట మండలం రావిపాడు, లింగంగుంట్ల, అల్లూరివారిపాలెం, ఇక్కుర్రు గ్రామాలలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఎం.జీ.ఎన్.ఆర్.ఇ.జీ.యస్ నిధులతో నూతనంగా చేపడుతున్న అంతర్గత సిమెంట్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణ పనులకు


రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పంచాయతీ, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు ఊపిరి

● ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ఈపూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నిరంకుశ పాలనతో గత ఐదు సంవత్సరాలలో జగన్‌రెడ్డి బలితీసుకున్న పంచాయతీలకు కూటమి ప్రభుత్వం ఊపిరి పోసిందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పంచాయతీల వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. బోడెపూడివారిపాలెం పంచాయతీ శివారు గ్రామం బోడెశంభునివారిపాలెంలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రెయిన్లు, మినీ గోకులాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ వైసీపీ హయాంలో కనీసం వీధిలైట్లు కూడా వేసిన పాపాన పోలేదన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రూ.12 కోట్లు స్థానిక సంస్థల నిధులను దారి మళ్లించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు మాసాలలోనే రూ 1452 కోట్లు స్థానిక సంస్థలకు మంజూరు చేశారన్నారు. గ్రామ సీమల అభివృద్ధికి చంద్రబాబు రూ.4500కోట్లు కేటాయించారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, టీడీపీ మండలాధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, ఐనాల కోటేశ్వరరావు, నర్రా కిశోర్, ఏపీడీ బూసిరెడ్డి, ఎంపీడీవో, కే ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నవలో రూ.20లక్షల సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ఉన్నవ (యడ్లపాడు), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉన్నవ గ్రామంలో రహదారుల అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో రూ.20లక్షలతో ఏర్పాటుచేయనున్న సీసీ రోడ్డుకు మాజీ జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కుర్రా రత్తయ్య, గ్రామ టీడీపీ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రత్తయ్య మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామానికి రూ.20లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో గ్రామంలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత, టీడీపీ నాయకులు బొల్లినేని హనుమంతరావు, గ్రామ సర్పంచ్ సరళ, పంచాయతీ కార్యదర్శి జయబాబు, ఎన్ఆర్ఈజీఎస్ టీఏ మాధవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

నూజెండ్ల మండలంలో...

నూజెండ్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందని జడ్పీటీసీ జెడ్డా సుబ్బులు అన్నారు. మండలంలోని పాతచెరుకుంపాలెం, కొత్తచెరుకుంపాలెం, భూమాయపాలెం గ్రామాల్లో సోమవారం పల్లె పండుగ సందర్భంగా సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్‌ల నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పీ ఉమాదేవి, సర్పంచ్‌లు ముత్తినేని సుజాత సుబ్బారావు, పంచాయతీరాజ్ ఏఈ అల్లాభక్షు, ఏపీవో రామరాజు, పంచాయతీ కార్యదర్శులు కరిముల్లా, లాలు, టీడీపీ నాయకులు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.


బోడెశంభునివారిపాలెంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

విఠంరాజుపల్లిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

వినుకొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఎంపీడీవో పి. పుట్టారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామంలోని సచివాలయం సమీపంలో సుమారు రూ.10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు ఏర్పాటుకు సోమవారం అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుందర్‌రెడ్డి, గ్రామ సర్పంచి పెనుమాల సుమలత, ఉపసర్పంచి రామిరెడ్డి, ఏపీవో కట్టా నాగేశ్వరరావు, మాజీ సర్పంచి కృష్ణారెడ్డి, డీలర్ వెంకటేశ్వరెడ్డి , టీడీపీ సీనియర్ నాయకులు యాదాల శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


విఠంరాజుపల్లిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీడీవో పి.పుట్టారెడ్డి, ప్రజా ప్రతినిధులు

చినుకుపడితే చెరువులే!

వినుకొండటౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాయి పాలెం గ్రామంలో చినుకుపడితే చాలు ప్రధాన రహదారిపై చెరువుల్లా కాలు మోపలేని పరిస్థితి. గత ఐదు సంవ్సరాలుగా రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2014 సంవత్సరంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం వినుకొండ నుంచి నడిగడ్డ వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. వినుకొండ నుంచి నవాజ్ కుంట వరకు సీసీ రోడ్డు నిర్మించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోని రావడంతో రీటెండర్ పేరుతో పనులు నిలిచిపోయాయి. దీంతో ఐదు సంవత్సరాలుగా పనులు చేసిన దాఖలాలు లేకపోవడంతో స్థానికులు, వాహనదారులు గుంతల తాకిడికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పునఃప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


తిమ్మాయి పాలెంలో రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

మహిళా రైతులకు శిక్షణ

నూజెండ్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐనవోలు, ముత్యుంజాపురం రైతు సేవా కేంద్రాల్లో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రాత్తార్ పథకంలో భాగంగా పంటల సాగులో మెళకువలను మహిళా రైతులకు డీఆర్‌సీడీడీ శివకుమారి సోమవారం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అనుబంధ రంగాల్లో సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, మేలైన యాజమాన్య పద్ధతులతో పెట్టుబడులు తగ్గించుకొని అధిక ఆదాయం పొందేలా ప్రభుత్వ అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్‌కే సుగుణా బేగం, ఏఈవో ఎల్ ఎలీషా, గ్రామ వ్యవసాయ సహాయకులు మణికంఠ, అపర్ణ, గోపీ తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌కు ప్రింటర్, మైక్ సెట్ వితరణ

తిమ్మాపురం (యడ్లపాడు), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మాజీ వ్యాయామ ఉపాధ్యాయులు కాటూరి కృష్ణన్ రూ.30వేల విలువైన మల్టీ ఫంక్షన్ ప్రింటర్, మైక్‌సెట్‌ను వితరణగా అందచేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కృష్ణన్, బార్య రాజేశ్వరిలు ప్రధానోపాధ్యాయుడు వెంకటాద్రినాయుడుకి వీటిని అందజేశారు. పాఠశాలకు అవసరమైన ప్రింటర్, మైక్ సెట్‌ను అందజేసిన కృష్ణన్ దంపతులను పాఠశాల ప్రధానోపాధ్యాయునితోపాటు గ్రామపెద్దలు పావులూరి శ్రీనివాసరావు, సర్పంచ్ పుల్లగూర ప్రభావతి, మాజీ సర్పంచ్ ఎలికా రాఘవులు, గ్రామపెద్దలు పావులూరి పిచ్చియ్య చంద్రశేఖర్, పీఎంసీ ఛైర్మన్ పి.రాజేష్‌లు అభినందించారు.


జడ్పీ హైస్కూల్‌కు ప్రింటర్, మైక్‌సెట్‌ను అందజేస్తున్న విశ్రాంత పీఈటీ కాటూరి కృష్ణన్ దంపతులు

ఉత్తమ అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం

శావల్యాపురం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులకు గుర్తింపు తప్పకుండా లభిస్తుందని శావల్యాపురం జడ్పీ పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బీవీ నాగేశ్వరరావు అన్నారు. శావల్యాపురం జడ్పీపాఠశాల్లో పనిచేస్తూ ఇటీవల గుంటూరు రోటరీక్లబ్‌లో ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా అవార్డును అందుకొన్న హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకొన్న గణితశాస్త్ర ఉపాధ్యాయుడు కుమ్మరి శ్రీనివాసరావు, స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెలెన్సీ అవార్డును అందుకొన్న పాఠశాల పీడీ రాగుల రాధాకృష్ణమూర్తిలను ఉపాధ్యాయులు సోమవారం దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాష్ చంద్రారెడ్డి, అబ్దుల్లా, రవి, భువనేశ్వరి, నిర్మల, నాగమల్లేశ్వరి, విమలకుమారి, హబీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.